RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక 18వ వసంతంలోకి

EDITOR :Boorla Venkatesham KARIMNAGAR VOLUME:18 ISSUE:6 FRIDAY ,MAY 8,2026 PAGES:20 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :6 శుక్రవారం, మే 8, 2026, పేజీలు -20 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ప్రజా తీర్పును అగౌరవ పరుస్తున్న తమిళనాడు గవర్నర్



తెలంగాణ పత్రిక ప్రతినిధి

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకేను ప్రజలు గెలిపిస్తూ తీర్పు ఇచ్చారని.. దానిని ఆ రాష్ట్ర గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ అగౌరవపరుస్తున్నారని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తున్న తమిళనాడు గవర్నర్.. ప్రజా తీర్పును గౌరవించాలని స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం తమిళనాడులో చోటు చేసుకున్న తాజా పరిణామాలపై గురువారం హైదరాబాద్‌లో విలేకర్లతో టీపీసీసీ చీఫ్ మాట్లాడారు. 108 స్థానాలు గెలిచి సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరించిన టీవీకేను ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానించక పోవడం దురదృష్టకరమని మహేశ్ కుమార్ గౌడ్ అభివర్ణించారు. గవర్నర్ తీరు రాజ్యాంగ స్ఫూర్తిని సమాధి చేసేదిగా ఉందన్నారు. గవర్నర్ తీసుకుంటున్న ఈ నిర్ణయాలు - మిగతా2లో

## మహిళా స్వయం సహాయక బృందాలకు గుడ్ న్యూస్ చెప్పిన సీతక్క



తెలంగాణ పత్రిక ప్రతినిధి

మహిళా స్వయం సహాయక బృందాలకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క గుడ్ న్యూస్ చెప్పారు. ప్రతి ఒక గ్రూపునకు వడ్డీ లేని రుణాలు రూ. 5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు పెంచుతున్నట్లు మంత్రి సీతక్క ప్రకటించారు. గురువారం హైదరాబాద్‌లో మహిళా స్వయం సహాయక బృందాలతో మంత్రి సీతక్క సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. ప్రతి మహిళా సంఘం తీసుకునే రూ. 10 లక్షలు బ్యాంకు రుణాలకు వడ్డీ ప్రభుత్వమే చెల్లిస్తోందని హామీ ఇచ్చారు. మహిళా - మిగతా2లో

## నిధులు లేని కార్పోరేషన్లకు చైర్మన్ల నియామకం



తెలంగాణ పత్రిక ప్రతినిధి

సీఎం రేవంత్ రెడ్డికి కార్పొరేషన్ పదవులు ఇవ్వడంపై ఉన్న శ్రద్ధ నిధులు విడుదల చేయడంపై లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నిధులు, విధులు లేకుండా కార్పొరేషన్లను నిర్వీర్యం చేసిన ఘనత రేవంత్‌రెడ్డికే దకుతుందని విమర్శించారు. మాల, - మిగతా2లో

## హోర్ముజ్ జలసంధి వద్ద అమెరికా విమానం కేసీ-135 అదృశ్యం..



తెలంగాణ పత్రిక ప్రతినిధి

అమెరికా సైనిక యుద్ధ విమానం కేసీ-135 స్ట్రాటో ట్యాంకర్ అదృశ్యమైంది. హోర్ముజ్ జలసంధి సమీపంలో విమానంతో సంబం ధాలు తెగిపోయాయి. అనంతరం ఖతార్ వద్ద పబ్లిక్ రాడార్ నుంచి అదృశ్యమైంది. విమానాలకు గాల్లో ఇంధనం నింపి వస్తుండగా కేసీ-135 స్ట్రాటో ట్యాంకర్ కనిపించకుండా పోయింది. అమెరికా, ఇరాన్ ఉద్రిక్తతల వేళ ఈ విమానం అదృశ్యం ఆందోళనలకు - మిగతా2లో

## కొండా సురేఖ వ్యాఖ్యలు అభ్యంతరకరం మండిపడ్డ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్



తెలంగాణ పత్రిక ప్రతినిధి

జై శ్రీ రామ్ అంటే పై నుంచి పైసలు పడతాయా అని మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎండోమెంట్ మంత్రి అంటే దేవుడికి మినిస్టర్‌లాగా - మిగతా2లో

## డ్రగ్స్ కట్టడి చేయడమే తొలి ప్రాధాన్యం సమీక్షలో డిజిపి సివి ఆనంద్



తెలంగాణ పత్రిక ప్రతినిధి

రాష్ట్రంలో డ్రగ్స్ కట్టడి చేయడమే తమ తొలి ప్రాధాన్యమని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. రిపీటెడ్‌గా డ్రగ్స్ కేసులో పట్టుబడితే పీడీ యాక్ట్ తరహా చట్టాన్ని ఉపయోగిస్తామన్నారు. రాష్ట్ర డీజీపీగా బాధ్యతలు - మిగతా2లో

## పదేళ్ల బిఆర్ఎస్ కన్నా రెండేళ్ల కాంగ్రెస్ బెటర్



తెలంగాణ పత్రిక ప్రతినిధి

బీఆర్ఎస్ పదేళ్లలో చేయలేని పనులను సీఎం రేవంత్‌రెడ్డి రెండేళ్లలోనే చేశారని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మొదటి ఏడాదిలోనే రాష్ట్రవ్యాప్తంగా 25 లక్షల మంది రైతులకు రూ.2 లక్ష - మిగతా2లో

## రెగ్యులర్‌గానే సిఎం కాన్వాయ్

తెలంగాణ పత్రిక ప్రతినిధి

తన కాన్వాయ్ కోసం సాధారణ ప్రజలకు ఆటంకం కలిగించొద్దంటూ తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి డీజీపీని బుధవారం ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో గురువారం ఆయన కాన్వాయ్ సాధారణ ట్రాఫిక్‌లోనే ప్రయాణం చేసింది. శంషాబాద్ విమానాశ్రయం నుంచి తన నివాసానికి రెగ్యులర్ ట్రాఫిక్‌లోనే సీఎం వెళ్లడం విశేషం. తన కాన్వాయ్ రాకపోకల కోసం నగరవ్యాప్తంగా ప్రజల వాహనాలను నిలిపివేయొద్దంటూ నిన్న సీనియర్ పోలీసు అధికారులకు సీఎం ఆదేశించారు. రోడ్లపై ప్రజలకు అసౌకర్యం కలిగించే చర్యల్ని పూర్తిగా నివారించాలని సూచించారు. ఈ నేపథ్యంలో సీఎం కాన్వాయ్ కదలికల సమయంలో ట్రాఫిక్‌ను పూర్తిగా నిలిపివేయడానికి బదులుగా ట్రాఫిక్ పోలీసులు వాహనాలను ఒకే లేన్‌లో కదలడానికి అనుమతించారు.

## గంగుల కార్యాలయం, కౌశిక్ రెడ్డి కారు పై దాడి



తెలంగాణ పత్రిక ప్రతినిధి

కరీంనగర్‌లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయంపై, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కారుపై బీజేపీ శ్రేణులు దాడి చేయడంపై మాజీ మంత్రి కేటీఆర్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. దాడులను తీవ్రంగా ఖండించారు. పట్టపగలు గూండాల్లా వచ్చి వాహనాలు, ఆఫీసుపై దాడి చేయడం దుర్మార్గమైన చర్య అంటూ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నేతలు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేకే - మిగతా2లో

## హోర్ముజ్ జలసంధి వద్ద అమెరికా విమానం కేసీ-135 అదృశ్యం..

-మొదటిపేజీ తరువాయి

విమానాలకు ఇంధనం నింపి కేసీ-135 స్ట్రాటో ట్యాంకర్ తిరిగి సైనిక స్థావరం వైపు వెళ్తుండగా రాడార్ నుంచి సిగ్నల్ కోల్పోయింది. సంబంధాలు తెగిపోవడానికి ముందు గ్లోబల్ సిగ్నల్ 7700 అనే అత్యవసర కోడ్‌ను కేసీ-135 పంపినట్లు ఫ్లైట్ ట్రాకింగ్ డేటా చూపిస్తోంది. సాంకేతిక సమస్యలు, అగ్నిప్రమాదం, వైద్య అత్యవసర పరిస్థితి, బయట నుంచి వచ్చే ముప్పు వంటి సందర్భాల్లో 7700 కోడ్‌ను విమానాలు పంపుతుంటాయి. అయితే, కేసీ-135 మిస్సింగ్ గురించి అమెరికా సైన్యం గానీ, ఇరాన్ అధికారులు గానీ ఇప్పటివరకూ ఎలాంటి ప్రకటన చేయలేదు. కేసీ-135ని విమానాల్లో ఇంధనం నింపేందుకు అమెరికా వైమానిక దళం వాడుతుంటుంది. దీన్ని ఎగిరే గ్యాస్ స్టేషన్ అని కూడా పిలుస్తుంటారు. సాధారణంగా యుద్ధ విమానాలు, బాంబర్లు, ఇతర విమానాలకు ఇది గాలిలోనే ఇంధనం నింపుతుంటుంది. ఇలా చేయడం ద్వారా ఇంధనం కోసం విమానాలు భూమి పైకి రాకుండా ఎక్కువసేపు గాలిలోనే ఉండేందుకు అవకాశం ఉంటుంది. అలాగే సరకులు, ప్రయాణికుల రవాణా, అత్యవసర వైద్య సేవల తరలింపు వంటి మిషన్లకూ దీన్ని వాడుతుంటారు. కాగా, ఈ విమానాన్ని బోయింగ్ 707 నమూనా ఆధారంగా రూపొందించారు. 60 సంవత్సరాలకు పైగా కేసీ-135 సేవలు అందించింది.

## కొండా సురేఖ వ్యాఖ్యలు అభ్యంతరకరం

-మొదటిపేజీ తరువాయి

గురువారం హైదరాబాద్‌లో రాజాసింగ్ మాట్లాడారు. రేవంత్ రెడ్డి గతంలో ఏబీవీపీలో ఉన్నప్పుడు జై శ్రీరాం అన్నారని ప్రస్తావించారు. మరి ఇప్పుడు తన మంత్రికి జై శ్రీరాం గురించి నేర్పించలేదా..? అని నిలదీశారు. జై శ్రీరాం అంటే కొండంత బలం వస్తోందని...కానీ అనుచితం గా మాట్లాడితే మంత్రి పదవి పోతుందని ఆమెకు చెప్పాలని అన్నారు. తెలంగాణలో దేవుడి భూముల అమ్మకాలు, కబ్జాలు ఎలా జరుగుతున్నాయో చూస్తున్నామని అన్నారు. ఈ విషయంలో కొండా సురేఖ ఎలాంటి చర్యలు చేపట్టారు అని రాజాసింగ్ ప్రశ్నించారు. హైదరాబాద్ ఓల్డ్ సిటీలో దేవుడి భూములను ఎంఐఎం నేతలు కబ్జా చేశారని ఆరోపించారు. దేవాదాయ శాఖ అధికారులు వారితో కుమ్మక్కై కమీషన్లు తీసుకుంటున్నారని ధ్వజమెత్తారు. రేవంత్‌రెడ్డి సర్కార్‌కి దేవాలయాల అభివృద్ధి మీద ధ్యాస లేదని ఆగ్రహించారు. ఎంఐఎం నేతలిచ్చే కమీషన్ల మీదనే ఈ మంత్రికి ధ్యాస ఉందని ఎద్దేవా చేశారు. రాముడి నామాన్ని ఎదిరించడానికి సాహసించేవారు ఎవరైనా గాల్లో కొట్టుకుపోతారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి, దయ చేసి మీ దేవాదాయ శాఖ మంత్రిని పిలిపించి రాజీనామా చేయించాలని హితవు పలికారు. లేకపోతే మీరు కూడా కేసీఆర్ లాగా మునిగిపోతారని రాజాసింగ్ విమర్శించారు.

## నిధులు లేని కార్పోరేషన్లకు ఛైర్మన్ల నియామకం

-మొదటిపేజీ తరువాయి

ముదిరాజ్, యాదవ, మున్నూరు కాపు, కుమ్మరి, విశ్వబ్రాహ్మణ, మేదర, వాల్మీకి, బోయ తదితర కార్పొరేషన్లకు కేటాయించిన నిధుల్లో ఒక రూపాయి కూడా ఖర్చు చేయక పోవడం సిగ్గుచేటని అన్నారు.కార్పొరేషన్లను రాజకీయ పునరావాస కేంద్రాలుగా మార్చి ఏం సాధిస్తారని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి సంక్షేమం కంటే అనుచరులను సంతృపిపరచడంపైనే ఎక్కువ దృష్టి పెట్టారని మండి పడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం 17 కార్పొరేషన్లకు చైర్‌పర్సన్లు ప్రకటించడం పట్ల తీవ్రంగా స్పందించారు. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న 33 కార్పొరేషన్లకు నిధులు కేటాయించడంలో తీవ్ర నిర్లక్ష్యం చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు మరికొందరికి కార్పొరేషన్ పదవులు ఇవ్వడం హాస్యాస్పదమని ఆక్షేపించారు. నిధులు విడుదల చేయకపోవడంతో, మొదటి దఫాలో నియమితులైన చైర్మన్లు ప్రజలకు ఒక రూపాయి కూడా సాయం చేయకుండా వారి పదవీకాలాన్ని ముగించారని గుర్తు చేశారు. 33 కార్పొరేషన్లకుగాను 21 కార్పొరేషన్లకు ఒక రూపాయి కూడా ఇవ్వకుండా వాటి అసలు ఉద్దేశాన్ని నీరుగార్చారని మండిపడ్డారు.ఇదే విషయాన్ని అసెంబ్లీ లో నిలదీస్తే సరైన సమాధానం లేదని పేర్కొన్నారు. కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించి చేతులు దులుపుకోవడం మానేసి, ఆయా కులాల సంక్షేమం, సమగ్ర అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

## గంగుల కార్యాలయం, కౌశిక్ రెడ్డి కారు పై దాడి

-మొదటిపేజీ తరువాయి

'ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డితో పాటు కరీంనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ కార్యాలయం పై కేంద్ర మంత్రి బండి సంజయ్ అనుచరుల హేయమైన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా. దాడి జరిగిన వెంటనే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డితో మాట్లాడాం. పట్టపగలు గుండాల మాదిరిగా క్యాంపు కార్యాలయంలోకి ప్రవేశించి వాహనాలను, ఆఫీసును ధ్వంసం చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య. కళ్లముందే ఇంత అరాచకం సృష్టిస్తున్నా పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తూ చోద్యం చూడటం సిగ్గుచేటు. సీఎం రేవంత్‌కు బీ-టీంగా మారిన బండి సంజయ్.. బీఆర్ఎస్ నేతలు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేకే ఈ పిరికిపంద చర్యలకు ఉసిగొలుపుతున్నారు. ప్రతిసారి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఫల్యాన్ని కప్పిపుచ్చేందుకు కుప్పిగంతులు వేయడం తప్ప కరీంనగర్ ప్రజలకు బండి సంజయ్ చేసిందేమీ లేదు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా ఉండి తన అనుచరులతోనే శాంతి భద్రతలను దెబ్బతీసేలా వ్యవహరించడం ప్రజా స్వామ్యాన్ని అపహాస్యం చేయడమే. జై తెలంగాణ' అంటూ కేటీఆర్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. బండి సంజయ్ అనుచరుల దాడిని మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా ఖండించారు. కరీంనగర్ పట్టణంలో బీజేపీ గుండాలు ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ ఆఫీస్‌పై కర్రలు, రాడ్లతో దాడి చేసి కిటికీల అద్దాలు పగులగొట్టారని తెలిసిందే. హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రెస్ మీట్ ముగిసిన 10 నిమిషాలకే బీజేపీ నాయకులు, కార్యకర్తలు దాడికి పాల్పడి కౌశిక్ రెడ్డి వాహనం ధ్వంసం చేశారు. కౌశిక్ రెడ్డిపై సైతం దాడికి యత్నించారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ ఎమ్మెల్యే పార్టీ కౌశిక్ రెడ్డితో ఫోన్లో మాట్లాడి నాయకులు,కార్యకర్తల యోగక్షేమాల అడిగి తెలుసుకున్నారు.

# ప్రజా తీర్పును అగౌరవ పరుస్తున్న తమిళనాడు గవర్నర్

-మొదటిపేజీ తరువాయి

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకేను ప్రజలు గెలిపిస్తూ తీర్పు ఇచ్చారని.. దానిని ఆ రాష్ట్ర గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ అగౌరవపరుస్తున్నారని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తున్న తమిళనాడు గవర్నర్.. ప్రజా తీర్పును గౌరవించాలని స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం తమిళనాడులో చోటు చేసుకున్న తాజా పరిణామాలపై గురువారం హైదరాబాద్‌లో విలేకర్లతో టీ పీసీసీ చీఫ్ మాట్లాడారు. 108 స్థానాలు గెలిచి సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరించిన టీవీకేను ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానించక పోవడం దురదృష్టకరమని మహేశ్ కుమార్ గౌడ్ అభివర్ణించారు. గవర్నర్ తీరు రాజ్యాంగ స్ఫూర్తిని సమాధి చేసేదిగా ఉందన్నారు. గవర్నర్ తీసుకుంటున్న ఈ నిర్ణయాలు.. ఢిల్లీలో బీజేపీ హైకమాండ్ నుంచి వస్తున్నాయనే అనుమానం తనకు కలుగుతుందన్నారు. సింగిల్ లార్జెస్ట్ పార్టీకి అవకాశమివ్వాలని సర్కారియా కమిషన్‌తోపాటు ఎస్ఆర్ బొమ్మై కేసులో సుప్రీంకోర్టు తీర్పులు స్పష్టంగా చెబుతున్నాయని ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ వివరించారు. గవర్నర్‌కు రాజ్యాంగం చదవడం తెలియదా? లేక రాజ్యాంగానికి వ్యతిరేకంగా ప్రవర్తించాలనే ఉద్దేశపూర్వకంగా ఆయన ఇలా చేస్తున్నారా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. తమిళనాడులో గవర్నర్ ద్వారా పాలించాలని బీజేపీ చూస్తోందని టీపీసీసీ చీఫ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 59 సంవత్సరాల ద్రావిడ పార్టీల పాలనకు ప్రజలు చెక్ పెట్టిన దానిని అడ్డుకోవడానికి గవర్నర్‌ను ఆయుధంగా వాడుకుంటోందంటూ బీజేపీపై తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ మద్దతు ప్రకటించిన తర్వాత కూడా టీవీకే పార్టీకి అవకాశం ఇవ్వకపోవడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ఆయన వ్యాఖ్యానించారు. కేరళ పర్యటన పేరుతో మరింత జాప్యం చేయడం యాదృచ్ఛికం కాదు.. కుట్ర రాజకీయాల్లో భాగమే అంటూ గవర్నర్ తీరును ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ ఎండగట్టారు. విజయ్ రెండుసార్లు రాజ్‌భవన్‌కు వెళ్ళినా వట్టి చేతులతో తిరిగి రావడం చూస్తే గవర్నర్.. రాజ్యాంగ పదవిలో ఉన్న బీజేపీ గేట్‌కీపర్ అని స్పష్టమవుతోందని వ్యంగ్యంగా అన్నారు. రాజ్యాంగం ప్రకారం గవర్నర్ హోదా నామ మాత్రమే.. విచక్షణాధికారాన్ని బీజేపీ కోసం దుర్వినియోగం చేయడం రాజ్యాంగ ద్రోహం చేయడమేనని ఈ సందర్భంగా గవర్నర్ తీరును ఆయన ఎండగట్టారు. కోట్ల మంది ఓట్లు వేసి విజయ్ పార్టీని గెలిపిస్తే.. వారి కలలను గవర్నర్ రాజ్‌భవన్‌లో బంధించడం ప్రజాస్వామ్యానికి మచ్చ అని మహేశ్ కుమార్ గౌడ్ అభివర్ణించారు. గవర్నర్ పదవి రాజ్యాంగ పదవి.. దాన్ని బీజేపీ రాజకీయ పావుగా వాడుకుంటే దేశంలో ఫెడరల్ వ్యవస్థకే ప్రమాదమని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు.

# మహిళా స్వయం సహాయక బృందాలకు గుడ్ న్యూస్ చెప్పిన సీతక్క

-మొదటిపేజీ తరువాయి

మహిళా స్వయం సహాయక బృందాలకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క గుడ్ న్యూస్ చెప్పారు. ప్రతి ఒక గ్రూపునకు వడ్డీ లేని రుణాలు రూ. 5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు పెంచుతున్నట్లు మంత్రి సీతక్క ప్రకటించారు. గురువారం హైదరాబాద్‌లో మహిళా స్వయం సహాయక బృందాల తో మంత్రి సీతక్క సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. ప్రతి మహిళా సంఘం తీసుకునే రూ. 10 లక్షలు బ్యాంకు రుణాలకు వడ్డీ ప్రభుత్వమే చెల్లిస్తోందని హామీ ఇచ్చారు. మహిళా సంఘాల రుణాలకు ఈ ఏడాది వడ్డీల కోసం రూ.2,500 కోట్లు ఖర్చు చేస్తామని వివరించారు. మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి అన్న నినాదంతో తమ ప్రభుత్వం పని చేస్తుందని స్పష్టం చేశారు. మహిళల ఆర్థిక సాధికారత కోసం యజ్ఞంలా తామంతా పని చేస్తున్నామని వివరించారు. మహిళలు పేదరికం నుంచి బయటపడినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అందుకే వడ్డీ లేని రుణాలు ఇప్పించి ఆర్థికంగా మహిళలను ఎదిగేలా చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే సంకల్పంతో తాము పనిచేస్తున్నామని తెలిపారు. అన్ని రంగాల్లో మహిళలకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. 40 శాతం పంట కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాలకు అప్పగించామని గుర్తు చేశారు. ఈ ఏడాది రూ. 26 వేల కోట్లకు పైగా మహిళల కు బ్యాంకు రుణాలుగా అందిస్తున్నట్లు మంత్రి సీతక్క వివరించారు. మహిళల ఆర్థిక సాధికారతలో ఇది ఒక మైలురాయి అని అభివర్ణించారు. ఇది లక్షలాది కుటుంబాలకు ఆర్థిక భరోసా అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. గతంలో మహిళలకు పట్టుమని రూ. పది వేల లోన్ ద్వారా లభించేవి కాదన్నారు. ఇప్పుడు అదే మహిళలకి బ్యాంకులు లక్షలాది రూపాయలు లోన్ రూపంలో అందిస్తున్నాయని వివరించారు.పేదరికం వల్లే తాను నక్సలైట్లలో చేరానని ఈ సందర్భంగా సీతక్క గుర్తు చేసుకున్నారు. వడ్డీ వ్యాపారుల దోపిడి కారణంగా సామాన్యులు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి బాధ చూడ లేక తాను తుపాకీ పట్టానని వివరించారు. ఆ అనుభవంతోనే మహిళలకు వడ్డీ లేని రుణాలు కల్పించాలనే సంకల్పంతో తాము పని చేస్తున్నామని మహిళా స్వయం సహాయక బృందాలకు మంత్రి సీతక్క తెలిపారు. ఇప్పటి వరకు అర్హత గల మహిళా సంఘాలకు రూ. 5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు కల్పించామన్నారు. ఇప్పుడు ఆ మొత్తాన్ని రూ.10 లక్షలకు పెంచుతున్నామని వివరించారు. మహిళలపై భారాన్ని దించేందుకు వడ్డీ లేకుండా రెట్టింపు లోన్లు ఇస్తున్నామన్నారు. బ్యాంకులకు రీ పేమెంట్ బాగా చేస్తున్నారంటూ మహిళా సంఘాలపై ఈ సందర్భంగా మంత్రి సీతక్క ప్రశంసలు కురిపించారు. నిర్మల్ జిల్లా జీరో ఎన్‌పీఏ సాధించిందని మంత్రి సీతక్క గుర్తు చేశారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఓ విజయలక్ష్మిని మంత్రి సీతక్క అభినందించారు. నిర్మల్ జిల్లా తరహాలోనే అన్ని జిల్లాలు వంద శాతం బ్యాంకులకు రీపేమెంట్ చేయాలని సూచించారు. బ్యాంకర్ల నమ్మకాన్ని, విశ్వాసాన్ని నిలబెట్టాలని మహిళా సంఘాలకు మంత్రి స్పష్టం చేశారు.మహిళా సంఘాలకు సరళమైన పద్ధతిలో లోన్లు ఇవ్వాలని ఈ సందర్భంగా బ్యాంకర్లకు మంత్రి సూచించారు. బ్యాంకులకు తాము గ్యారెంటీ ఇస్తున్నామని చెప్పారు. పూర్తిస్థాయిలో రీపేమెంట్ చేసే బాధ్యత తమదన్నారు. వ్యక్తులకు లోన్ ఇస్తే ఎగ్గొట్టే ప్రమాదం ఉంటుందని.. అదే మహిళా శక్తికి సహకరిస్తే మీ నగదుకు భద్రత లభిస్తుందని మంత్రి సీతక్క తెలిపారు.

# పదేళ్ల బిఆర్ఎస్ కన్నా రెండేళ్ల కాంగ్రెస్ బెటర్

-మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ పదేళ్లలో చేయలేని పనులను సీఎం రేవంత్‌రెడ్డి రెండేళ్లలోనే చేశారని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మొదటి ఏడాదిలోనే రాష్ట్రవ్యాప్తంగా 25 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల చొప్పున రుణమాఫీ చేశారని చెప్పారు. రైతులందరూ ఆర్గానిక్ వ్యవసాయంపై దృష్టి పెట్టాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. రసాయనాల వాడకాన్ని తగ్గించకపోతే వ్యవసాయమే ప్రశ్నార్థకంగా మారుతుందని పేర్కొన్నారు. గురువారం హనుమకొండలో జరిగిన రైతుమేళాలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి రైతు మేళాలో తుమ్మల పాల్గొన్నారు. బీఆర్ఎస్ నేతలు వరంగల్ సభలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డిపై చౌవకబారు వ్యాఖ్యలు చేశారని ధ్వజమెత్తారు. రుణమాఫీపై కేటీఆర్ అండ్ కో అసత్యాలు మాట్లాడుతున్నారని ఆగ్రహించారు. రుణమాఫీపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కి లేదని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో రైతుబంధు ఎగ్గొడితే సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చారని ప్రస్తావించారు. యుద్ధం వల్ల యూరియా ఆగిపోయినా మన రైతులకు యూరియా అందించామని మంత్రి తుమ్మల తెలిపారు. యూరియా పై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదన్నారు. ఎన్ని కష్టాలు ఉన్నా రూ.లక్ష కోట్లను రైతుల కోసం ఖర్చుపెట్టామని తెలిపారు. కేసీఆర్ హయాంలోని అవినీతి, అహంకారాన్ని రైతులు ఎప్పటికీ మరచిపోరని చెప్పుకొచ్చారు. కాకతీయుల గడ్డపై కేటీఆర్, తదితరులు చేసిన ప్రసంగాన్ని ప్రజలంతా అసహ్యించుకుంటున్నారని విమర్శించారు. మొక్కజొన్నలు కొనే ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. ధాన్యం, మొక్కజొన్నలు వీలైనంత త్వరగా కొనుగోలు చేయాలని వేదికపైనే కలెక్టర్లను ఆదేశిస్తున్నానని అన్నారు. దేశంలో రైతులకు యూరియా అందించిన మొదటి రాష్ట్రం తెలంగాణ అని మంత్రి తుమ్మల తెలిపారు. రైతులకు సంబంధించిన అంశంలో వెనకడుగు వేయబోమని అన్నారు. బీఆర్ఎస్ నేతలు కొంతమంది తనను అవమానపరచాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. ఆయిల్ పామ్ సాగుపై రైతులు దృష్టి పెట్టాలని సూచించారు. అన్నదాతలు పంట మార్పిడి చేయాలని, ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దిశానిర్దేశర చేశారు. రైతుల ఖాతాల్లో కాంగ్రెస్ సర్కార్ రూ.21 వేల కోట్లను జమ చేసింది. రూ.లక్ష రుణమాఫీని కేసీఆర్ పదేళ్లలో ఏనాడూ పూర్తి చేయలేదు. రుణమాఫీకి బీఆర్ఎస్ ఐదేళ్ల సమయం తీసుకోవడంతో వాళ్లిచ్చింది వడ్డీలకు కూడా సరిపోలేదు. ఒక్క రైతుబంధు ఇచ్చి.. మిగతా పథకాలన్నింటినీ నిలిపి వేశారు. బీఆర్ఎస్ అహంకార వైఖరిని ప్రజలు ఇంకా మర్చిపోలేదు. మళ్లీ ఆ పార్టీకి అధికారం ఇచ్చేందుకు రైతులు సిద్ధంగా లేరు. రైతులకు అప్పులు తక్కువున్న రాష్ట్రాల్లో తెలంగాణ ముందుందని తుమ్మల తెలిపారు.

# డ్రగ్స్ కట్టడి చేయడమే తొలి ప్రాధాన్యం

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో డ్రగ్స్ కట్టడి చేయడమే తమ తొలి ప్రాధాన్యమని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. రిపీటెడ్‌గా డ్రగ్స్ కేసులో పట్టుబడితే పీడీ యాక్ట్ తరహా చట్టాన్ని ఉపయోగిస్తామన్నారు. రాష్ట్ర డీజీపీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత గురువారం తొలిసారిగా ఈగల్ ఫోర్స్‌పై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. పోలీస్ శాఖలోని 35 విభాగాలపై సమీక్ష నిర్వహించామని తెలిపారు. నార్కోటిక్స్‌పై అలర్ట్‌గా ఉన్నామని.. డ్రగ్స్ కట్టడి చేయడంలో మొదటి ప్రాధాన్యతతో ఉన్నామన్నారు. రాష్ట్రంతోపాటు దేశవ్యాప్తంగా జరిగిన ఆపరేషన్‌పై ఈ సమీక్షలో చర్చించామని వివరించారు. ఈగల్ ఫోర్స్ ద్వారా మంచి ఫలితాలు వచ్చాయని చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో ఆపరేషన్‌లు నిర్వహించడం ద్వారా నిందితులను అరెస్ట్ చేసి.. వారి వద్ద నుంచి భారీగా డ్రగ్స్ స్వాధీనం చేసుకుని సీజ్ చేశామన్నారు. డ్రగ్స్ విషయంలో సరఫరాతోపాటు డిమాండ్.. ఈ రెండింటి పై దృష్టి సారించామని పేర్కొన్నారు. ఈగల్‌లో సిబ్బంది కొరత ఉందన్నారు. సివిల్ ఫోర్స్ అవసరం కూడా ఉందని చెప్పారు. డ్రగ్స్ సప్లయర్స్ ఆస్తులను సీజ్ చేయడం వంటి చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ ప్రకటించారు. జిల్లాలో కమిషనర్లు, ఎస్పీలు కూడా డ్రగ్స్ కట్టడిలో కీలక పాత్ర పోషించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. జిల్లా స్థాయిలో నిఘా లోపించిందని ఈ సమీక్షా ద్వారా బహిర్గతమైందని చెప్పారు. నార్కోటిక్ ఐదు పోలీస్ స్టేషన్‌లు మంచిగా పని చేసి, ఫలితాలు వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇక నుంచి యూనివర్సిటీలతో పాటు విద్యాసంస్థల్లో డ్రగ్స్ దొరికితే ఆ బాధ్యత యజమాన్యాలదేనని డీజీపీ సీవీ ఆనంద్ కుండబద్దలు కొట్టారు. రాష్ట్రవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ నిధులతో డీ అడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. జిల్లాల్లో అధికారులు డ్రగ్స్ కేసుల దర్యాప్తు చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారనే అభిప్రాయం వ్యక్తమైందన్నారు. జిల్లాల్లో డ్రగ్స్ కేసుల విచారణ పై అధికారులకు ఈగల్ ఫోర్స్ ద్వారా శిక్షణ ఇస్తామని డీజీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు.

# ధాన్యం కొనుగోళ్లలో రైతులకు న్యాయం చేయాలి : బీజేపీ నాయకులు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 07, తెలంగాణ పత్రిక

కొదురుపాక చౌరస్తా వద్ద రైతులు పండించిన ధాన్యానికి అన్యాయం జరగకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ మండల సీనియర్ నాయకులు కొనుకటి హరీష్ డిమాండ్ చేశారు. ఎలాంటి తరుగు కోతలు లేకుండా రైతుల ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని, ప్రతి కొనుగోలు కేంద్రానికి సరిపడా లారీలను వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు.కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వ ఉండి రైతులు నష్టపోకుండా ప్రత్యేక రవాణా ప్రణాళిక అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ధాన్యాన్ని రోజువారీ లక్ష్యాలతో తరలించాలని ప్రభుత్వాన్ని





డిమాండ్ చేశారు. నాణ్యమైన ధాన్యాన్ని బి-గ్రేడ్‌గా చూపిస్తూ రైతులను నష్టపరుస్తున్న మిల్లర్లపై, అలాగే బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న సివిల్ సప్లై అధికారులపై చీటింగ్ కేసులు నమోదు చేయాలని అన్నారు.రైతుల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే రైతుల పక్షాన భారీ ఎత్తున ఆందోళనలు చేపడతామని బీజేపీ నాయకులు ప్రభుత్వానికి హెచ్చరించారు.

# దివ్యాంగులకు అండగా ఉంటాం







-అర్హులందరికీ త్వరలో ఉపకరణాలు అందిస్తాం
-ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పదో తరగతి విద్యార్థులకు త్వరలో సైకిల్ పంపిణీ చేస్తాం
-దివ్యాంగులకు సేవలందిస్తున్న జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అధికారులకు అభినందనలు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 07, తెలంగాణ పత్రిక

దివ్యాంగులకు అండగా ఉంటామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ భరోసా ఇచ్చారు. ఇండియన్ ఆయిల్ కంపెనీ లిమిటెడ్ సీఎస్ఆర్ కింద దివ్యాంగులకు రూ. 83 లక్షల విలువైన 813 ఉపకరణాలు అందించగా, జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సినారే కళామందిరంలో గురువారం నిర్వహించగా, ముఖ్య అతిథులుగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వినికిడి యంత్రాలు, బ్యాటరీ సైకిల్స్, సుగమ్య కేన్, స్మార్ట్ ఫోన్, ఇతర పరికరాలు అందజేశారు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తుందని, దివ్యాంగుల కోసం రూ. 1600 కోట్లు వెచ్చిందని తెలిపారు. దివ్యాంగులకు ఇప్పటికే సహాయ పరికరాలు ఇచ్చామని, భవిష్యత్తులో అర్హులందరికీ ఇస్తామని, ఎవరూ ఆందోళన చెందవద్దని సూచించారు. ఎంతో మంది దివ్యాంగులు ఆత్మ స్థైర్యం, మనోధైర్యంతో ఎందరో జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని కొనియాడారు. ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. దివ్యాంగులకు అందరూ మద్దతుగా ఉండాలని, వారిలో స్ఫూర్తి నింపాలని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహారం ఇస్తున్నామని, అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు.ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెరగాలని, డ్రాప్ ఔట్ ఉండవద్దని తెలిపారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు ఈ మేరకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఈ ఏడాది కూడా సైకిల్ లు ఇస్తామని, ఈ ఏడాది 15 వేలు పంపిణీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. దివ్యాంగులు సంక్షేమానికి కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అధికారులకు అభినందనలు తెలియజేశారు.

**ఉపకరణాలతో మరింత ముందుకు వెళ్లాలి**

శిబిరంలో పంపిణీ చేసే ఉపకరణాలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకొని మరింత ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. సుగమ్య భారత్ ... స్వశక్త భారత్ లో భాగంగా దేశ నిర్మాణం, అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యులు కావాలని కోరారు. దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు అందించేందుకు జిల్లాలో ఆరు శిబిరాలు ఏర్పాటు చేశామని, వైద్య పరీక్షలు చేయించి అర్హులను గుర్తించామని తెలిపారు. ఈ ఉప కరణాలతో దివ్యాంగులకు ఎంతో మేలు చేకూరుతుందని వివరించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ లో 10 మంది దివ్యాంగులకు ఉపాధి కల్పిస్తున్నామని తెలిపారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో యూ డీ ఐ డీ కేంద్రంలో అన్ని వసతులు కల్పించామని, వైకల్య నిర్ధారణ పరీక్షలు ప్రతి నెలా చేయిస్తున్నామని తెలిపారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేములవాడలో మహా శివరాత్రి సందర్భంగా భక్తులకు హెల్ప్ డెస్క్, దివ్యాంగులకు వీల్ చైర్లు, సహాయం అందించామని గుర్తు చేశారు. సిరిసిల్లలోని డే కేర్ సెంటర్ లో సేవలను దివ్యాంగులు ఉపయోగించుకోవాలని సూచించారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారాణి, ఆర్డీఓ వెంకటేశ్వర్లు, ఐఓసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ వినీత్ కౌల్, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ సీఎస్ ఆర్ హెడ్ హైదరాబాద్ కైలాస్ కాంత్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, జడ్పీ సీఈవో వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టులో హనుమాన్ పెద్ద జయంతి వేడుకలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

-అదనపు ఎస్పీ చేతన్ నితిన్ ఐపీఎస్.

జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) మే 7

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టులో ఈ నెల 10 నుండి 13 వరకు నిర్వహించనున్న హనుమాన్ పెద్ద జయంతి మహోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా అదనపు ఎస్పీ చేతన్ నితిన్ ఐపీఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు.జయంతి వేడుకల సందర్భంగా వేలాదిగా భక్తులు ఆలయానికి తరలివచ్చే అవకాశం ఉన్నందున, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అన్ని



శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆలయ పరిసర ప్రాంతాలు, క్యూలైన్లు, మాలవిరమణ ప్రాంతాలు, పార్కింగ్ ప్రదేశాలు, వాహనాల రాకపోకలు జరిగే మార్గాలు తదితర ప్రాంతాల్లో ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు పలు సూచనలు చేశారు. అదేవిధంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, భక్తుల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని పేర్కొన్నారు. ఎలాంటి నేరాలకు తావులేకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఇట్టి భద్రతా ఏర్పాట్ల పరిశీలనలో అదనపు ఎస్పీతో పాటు డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, ఎస్బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, సీఐలు రవి, సుధకర్,కరుణాకర్, ఎస్. ఐ నరేష్ పాల్గొన్నారు.

# అనుమానాస్పద వ్యక్తులకు లాడ్జ్ గదులు ఇవ్వొద్దు,గుర్తింపు పత్రాలు తప్పనిసరి

-ధర్మపురి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామ్ నరసింహారెడ్డి.

ధర్మపురి మండలం (తెలంగాణ పత్రిక) మే 7

జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ధర్మపురి పోలీసు శాఖ ఆధ్వర్యంలో పట్టణ పరిధిలోని లాడ్జ్ యజమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ధర్మపురి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామ్ నరసింహారెడ్డి హాజరై లాడ్జ్ నిర్వాహకులు తప్పనిసరిగా పాటించవలసిన భద్రత నిబంధనలు, మార్గదర్శకాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, లాడ్జ్‌లలో గదులు కేటాయించే ముందు ప్రతి ఒక్కరి నుండి ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ ఐడీ లేదా ఇతర చెల్లుబాటు అయ్యే గుర్తింపు పత్రాలు తప్పనిసరిగా సేకరించాలని సూచించారు. వారి పూర్తి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసి భద్రపరచాలని, అవసరమైన సందర్భాల్లో పోలీసులకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.లాడ్జ్ ప్రాంగణం మొత్తం సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా ప్రవేశ ద్వారాలు,రిసెప్షన్,పార్కింగ్ ప్రదేశాలు,కారిడార్లలో నాణ్యమైన సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, అవి 24 గంటల పాటు నిరంతరం పనిచేసేలా నిర్వహించాలని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులకు లేదా సరైన గుర్తింపు పత్రాలు లేని వారికి గదులు కేటాయించరాదని స్పష్టం చేశారు. ఇలాంటి నిర్లక్ష్యం వలన నేరాలకు పాల్పడే ప్రమాదం ఉన్నందున లాడ్జ్ యజమానులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఏవైనా అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే



స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.పోలీసు శాఖ జారీ చేసిన మార్గదర్శకాలను ఉల్లంఘించిన లాడ్జ్ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని స్పష్టం చేశారు. పట్టణ భద్రతలో లాడ్జ్ నిర్వాహకుల సహకారం అత్యంత కీలకమని, ప్రజల రక్షణ కోసం పోలీసు శాఖతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగంగా పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
-సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సర్దాపూర్ కొనుగోలు కేంద్రంలో తనిఖీ



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 07, తెలంగాణ పత్రిక

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సర్దాపూర్ మార్కెట్ కమిటీ ఆవరణలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం రాశులు పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు వేగంగా పూర్తి చేయాలని, మిల్లులకు తరలించాలని సూచించారు. మిల్లర్లు హమాలీల సంఖ్య ను పెంచి వెంట వెంటనే ధాన్యం అన్ లోడింగ్ చేయాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు.తనిఖీలో ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ నరసింహ, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, తహసీల్దార్ జయంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షానికి తడిసిన మొక్కజొన్న

-నిలిచిపోయిన మొక్కజొన్న కొనుగోలు
-ఆందోళనలో రైతులు



తానూర్: 07మే(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన తానూర్ తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం కురిసిన అకాల వర్షానికి అన్నదాతలు ఇబ్బందులకు గురయ్యారు. మండల కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యాన్ని విక్రయించడానికి తీసుకువచ్చారు. గత మూడు రోజుల నుండి లారీలు, గన్ని బస్తాల కొరత ఉండడంతో కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన ధాన్యాన్ని కేంద్రం వద్ద నిల్వ చేశారు. దీంతో సాయంత్రం కురిసిన అకాల వర్షానికి మొక్కజొన్న తడిసి ముద్దయింది. ఒకేసారి వర్షం రావడంతో కల్లాల వద్ద రైతులు అతలాకుతలమై మొక్కజొన్న పై టార్పిలిన్లను వేశారు. మరి కొందరు రైతుల మొక్కజొన్న వర్షానికి తడవడంతో కన్నీరు మున్నీరై ఆవేదనకు గురయ్యారు. అధికారులు కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని రైతులు వేడుకుంటున్నారు.

# పెద్దమ్మతల్లి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్.

సికింద్రాబాద్ మే, 07



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామ ప్రజలు కమిటీగా ఏర్పడి ఆలయ నిర్మాణాన్ని విజయవంతంగా పూర్తి చేయడం అభినందనీయం నాలుగో వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న కళ్యాణ మహోత్సవం గ్రామ ఆధ్యాత్మిక వైభవానికి నిదర్శనమని పేర్కొన్నారు. అలాగే భక్తిశ్రద్ధలతో బోనం తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించిన ఆడబిడ్డలను అభినందించారు. అమ్మ మమ్మల్ని మాత్రమే కాదు... మా ప్రాంత ప్రజలందరినీ చల్లగా చూడాలిఅంటూ మొక్కులు చెల్లించడం ఎంతో ఆనందంగా ఉంది ఈ ఆలయం ఒకే కులానికి సంబంధించినది కాదని, అమ్మవారి ఆలయ నిర్మాణంలో అన్ని వర్గాల భక్తులు భాగస్వాములు కావడం గ్రామ ఐక్యతను చాటిచెప్పిందన్నారు. రాబోయే రోజుల్లో ఈ ఆలయం మరింత అభివృద్ధి చెంది ఆధ్యాత్మిక కేంద్రంగా వెలుగొందాలని ఆకాంక్షిస్తున్నాను ఆలయ అభివృద్ధికి కమిటీ సభ్యులు మరింత కృషి చేయాలని కోరుతూ, మాలాంటి వాళ్లు ఎల్లప్పుడూ మీ వెంటే ఉంటాం అని హామీ ఇవ్వడం జరిగింది . చివరగా గ్రామ ప్రజలందరికీ శుభాకాంక్షలు ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి పోచారం డివిజన్ అధ్యక్షులు సురేష్ నాయక్ పోచారం మాజీ కౌన్సిలర్ మహేష్ , ముఖ్య నాయకులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గతుకు రోడ్డులో ప్రయాణం నరకం...???

## గమ్యం చేరేదేలా ...??

ఏళ్లు గడుస్తున్న పూర్తికాని కోర్కల్ రోడ్డు..



వీణవంక ప్రతినిధి, మే 7 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం కోర్కల్ గ్రామం వద్ద కిలోమీటర్ మేరా కరీంనగర్-జమ్మికుంట పట్టణాలను కలిపే ప్రధాన రహదారి ఏళ్లు గడుస్తున్నా మరమ్మత్తులకు నోసుకోలేక ప్రయాణికుల పాలిట, నరకంగా మారింది. నిత్యం వేల సంఖ్యలో వాహనాలు ప్రధాన రహదారి వెంట ప్రయాణిస్తున్న, నేటికీ ప్రభుత్వాలు మారిన, ప్రజా ప్రతినిధులు మారిన రోడ్డు మార్గం మరమ్మత్తులు చేపట్టకపోవడం వాహనదారులు తీవ్ర అసహనాన్ని వ్యక్తపరుస్తున్నారు. నాలుగు వరుసల రోడ్డు పనులు చేపట్టి నాలుగేళ్లు దాటిన మరమ్మత్తుల జాప్యంపై, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వైఖరిని ప్రయాణికులు ప్రశ్నిస్తూ, మూడు మూల మలుపులు మృత్యు కుపాలుగా మారాయని, అందులో రోడ్డు మార్గం పూర్తిగా ధ్వంసమై, భారీ గుంతలతో దర్శమిస్తూ, లోయలను తలపిస్తూ, భారీ గుంతలలో రోడ్డుపై చూడడం వల్ల, నిండు వేసవిలో స్విమ్మింగ్ పూల్ తలపిస్తుంది. నిత్యం వేల సంఖ్యలో ఇసుక లారీల రాకతో రోడ్ల పరిస్థితులు అద్వానంగా తయారయ్యాయని, వాహనాల రాకపోకలతో దుమ్ము, ధూళితో ప్రయాణికులు, వాహనదారులు, గ్రామాల ప్రజలు అనారోగ్యాన బారిన పడుతూ, ఆసుపత్రుల పాలవుతూ, ఆర్థికంగా కోల్పోతున్నారు. కావున ప్రజా ప్రతినిధులు, ఆర్ అండ్ బి అధికారులు, మండల అధికారులు వెంటనే మేల్కొని, కిలోమీటర్ మేర నిలిచిపోయిన రోడ్డును మరమ్మత్తులు మొదలుపెట్టి, ప్రయాణికులు, వాహనదారులు సురక్షితంగా గమ్యం చేరడానికి సహకరించాలని మండల ప్రజలు, మేధావులు, విద్యావేత్తలు, సామాజికవేత్తలు వేడుకుంటున్నారు.

# పంట మార్పిడి తో అధిక దిగుబడులు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 7

రైతులు భూసార పరీక్ష ఆధారంగా ఎరువుల యాజమాన్యం చేయడం, పప్పు జాతి పంటలతో పంట మార్పిడి, పచ్చిరొట్ట ఎరువుల సాగు ద్వారా అధిక దిగుబడితోపాటు నేల ఆరోగ్యాన్ని కూడా పెంచుకోవచ్చని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సిరిసిల్ల వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్లు డాక్టర్ పి మాధవి, డాక్టర్ కే ప్రీతిక రెడ్డి రైతులకు సూచించారు. దమ్మన్నపేట గ్రామం లో ఏర్పాటు చేసిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక - రైతు వారోత్సవాలు సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా, డాక్టర్ పి మాధవి మాట్లాడుతూ భూసార పరీక్షలు తోపాటు సాగు నీటి పరీక్ష ప్రతి రైతు చేసుకోవాలని, మట్టి నమూనా ఎలా తీసుకోవాలో వివరించారు నేల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తూ, బావి తరాలకు సారవంతమైన నేలలను అందించాలని సూచించారు రైతులకు రైతులు వరి పంటలో సన్న రకాలను సాగు చేయవచ్చని, ఆర్ఎన్ఆర్ 15048, కేఎన్ఎం - 1638, హెచ్ఎంటి సోనా, జైశ్రీరామ్ వంటి రకాలను సాగు చేయవచ్చు అని రైతులకు సూచించారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న వరి రకాలను పండించి అధిక ఆదాయం పొందవచన్నారు. డాక్టర్ కే ప్రతీక రెడ్డి మాట్లాడుతూ జీరో టిల్లజ్ పద్ధతిలో వరి మాగానులో మొక్కజొన్న,పెసర, మినుము పంటలను సాగు చేస్తూ సాగు భారం తగ్గి మంచి ఆదాయం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్లు దుంపల చంద్రశేఖర్ రెడ్డి, పొన్నాల మహేష్, ఉప సర్పంచ్, హమీద్, మార్కెట్ కమిట్ డైరెక్టర్ బాలరెడ్డి, ఏ ఈ సెస్ ఆనంద్ కుమార్, ఏవో సాలఉద్దీన్, ఏవోలు సాయితేజ, సందీప్, ప్రవీణ్, ముకుంద కుమార్, అజయ్, వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఆదిత్య, జెన్నీ, మహిళ రైతులు, రైతులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లారీల కొరత నివారించి యుద్ధ ప్రాతిపదికన వడ్ల కొనుగోళ్లు చేపట్టాలి : సిపిఎం డిమాండ్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 07, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం రత్నంపేట గ్రామంలో సిపిఎం పార్టీ నాయకులు రైతులను కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని స్పందించారు. మండలంలోని ఐకెపి కొనుగోలు కేంద్రాల్లో రైతులు వడ్లను కుప్పలుగా పోసి 15 నుంచి 20 రోజులుగా ఎదురుచూస్తున్నప్పటికీ, లారీల కొరత కారణంగా కొనుగోళ్లు ఆలస్యమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.మ్యాచ్యూరిటీ వచ్చిన ధాన్యం ఎండలోనే ఉండిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, లారీలు ఎప్పుడు వస్తాయో తెలియక ఐకెపి కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారని తెలిపారు. ప్రభుత్వానికి ముందస్తు ప్రణాళిక లేకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు.అలాగే రైస్ మిల్లుల యాజమాన్యాలు ఒక బస్తాకు 3 నుంచి 4 కిలోల వరకు తరుగు పేరిట రైతులను దోపిడీ చేస్తున్నాయని ఆరోపించారు. దీనిపై అధికార యంత్రాంగం చర్యలు తీసుకోకపోవడంతో రైతులకు ఆర్థికంగా తీవ్ర నష్టం జరుగుతోందన్నారు.ప్రజా ప్రభుత్వం, రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న ప్రభుత్వం రైతుల సమస్యల పరిష్కారంలో ఆచరణలో విఫలమవుతోందని మండిపడ్డారు. ఇప్పటికైనా జిల్లా



కలెక్టర్, సంబంధిత అధికారులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వెంటనే స్పందించి లారీల కొరత లేకుండా చూడాలని, వడ్ల కొనుగోళ్లలో జాప్యం లేకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని సిపిఎం మండల కన్వీనర్ గురిజాల శ్రీధర్ డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్,బీజేపీ కుమ్మక్కు రాజకీయాలతో బీఆర్ఎస్ ను అణిచివేయలేరు

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) మే 7

ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఆటవిక పాలన కొనసాగుతుంది. కౌశిక్ రెడ్డి పై దాడి సభ్య సమాజానికి సిగ్గు చేటు.దాడులతో బండి సంజయ్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నారు.దాడి చేసిన వారిని అరెస్టు చేయడంతో పాటు ఏ1 గా బండి సంజయ్ పై విచారణ చేపట్టాలి.రేవంత్ రెడ్డితో బండి సంజయ్ కి అంతర్గతంగా ఒప్పందాలు వారికే తెలియాలి. కాందిశీకుల వివరాలు అవసరమైనప్పుడు బయట పెడతా అంటే బండి సంజయ్ ఎందుకు ఉలిక్కిపడుతున్నావ్..? బండి సంజయ్ మాటలు మానవత్వం ఉన్న మనిషి ఎవరు మాట్లాడని భాష మాట్లాడారు. బండి సంజయ్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం విమర్శలు సభ్య సమాజం అంగీకరించేలా ఉండాలి.గంగుల కమలాకర్ క్యాంప్ ఆఫీసులో హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై దాడి సభ్య సమాజానికి సిగ్గు చేటు అని అన్నారు.కరీంనగర్ దొంగతనం జరిగి ఐదు



రోజులు గడుస్తున్న దొంగలను పట్టుకోలేకపోయారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నాయా..? అని ప్రశ్నించారు ఆటవిక పాలన ప్రోత్సహిస్తూ, కుమ్మక్కు రాజకీయాలతో గన్ కల్చర్ ప్రోత్సహిస్తున్నారు.రాష్ట్ర హోం శాఖ మంత్రి రేవంత్ రెడ్డి, కేంద్రంలో హోమ్ శాఖా సహాయ మంత్రి కుమ్మక్కై వారి వైఫల్యాలను ఎండగడితే కౌశిక్ రెడ్డి పై దాడి, హత్య ప్రయత్నం చేయడం తీవ్రంగా ఖండిస్తున్నాం.న్యాయ పరంగా చర్యలు తీసుకునే అవకాశం ఉంది.ప్రతి విమర్శలు చేసే అవకాశం ఉండగా భౌతిక దాడులతో కరీంనగర్ లో బండి సంజయ్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నారు.మోడీ నేర్పిన పాఠాలు ఇవేనా..అని నిలదీశారు..? హింస తో బీ ఆర్ ఎస్ పార్టీ నీ అణచివేయలని చూస్తే మీతో కాదు,ఎవరితో కూడా కాదు అని హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ నీ ఎదిరించడం కాంగ్రెస్ తోనే సాధ్యం కావడం లేదు.దేశంలో టెర్రరిజాన్ని అంతమొందిశీచామని గొప్పలు చెబుతున్న బీజేపీ కరీంనగర్ లో ప్రోత్సహిస్తోంది.సీఎం రేవంత్ రెడ్డి ముందుగా బండి సంజయ్ పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి అని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి, మాజీ జెడ్పీ ఛైర్పర్సన్ దావ వసంత,మాజీ ఎమ్మెల్యే రవిశంకర్, వైస్ ఛైర్మన్ హరిచరన్ రావు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ సబ్సిడీల రుణ ప్రక్రియపై రైతులకు సమగ్ర అవగాహన

వీణవంక ప్రతినిధి, మే 7 ( తెలంగాణ పత్రిక).

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక - రైతు వారం" కార్యక్రమంలో భాగంగా, వీణవంక రైతు వేదికలో భారీ అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న సోలార్ సబ్సిడీలు, సులభతరమైన రుణాల గురించి వ్యవసాయ వినియోగదారులకు అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో వీణవంక, చల్లూరు అసిస్టెంట్ ఇంజనీర్లు (విద్యుత్), వ్యవసాయ అధికారి , వ్యవసాయ విస్తరణాధికారులు , సర్పంచులు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. ప్రభుత్వ రాయితీలు (సబ్సిడీస్ ) మరియు రుణ సదుపాయం:

సదస్సులో మూడు ప్రధాన పథకాలపై మరియు వాటి ఆర్థిక ప్రయోజనాలపై అధికారులు వివరణాత్మక అవగాహన కల్పించారు:

1. పీఎం - కేయూ ఎస్ యు ఎం (కాంపొనెంట్ ఏ అండ్ సి ):

సబ్సిడీ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సుమారు 60 శాతం వరకు రాయితీ అందిస్తాయి.

రుణం: మిగిలిన ఖర్చులో 30 శాతం వరకు బ్యాంకుల ద్వారా రుణ సౌకర్యం పొందవచ్చు. రైతు



కేవలం 10శాతం పెట్టుబడి పెడితే సరిపోతుంది.

ప్రయోజనం: ఖాళీ భూముల్లో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసి విద్యుత్ విక్రయించడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చు.

2. పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన (రైతు గృహాలకు):

సబ్సిడీ: 1 కిలో వాట్స్ కి రూ 30,000, 2 కిలో వాట్స్ కి రూ 60,000 మరియు 3 కిలో వాట్స్ అంతకంటే ఎక్కువ సామర్థ్యం గల ప్లాంట్లకు గరిష్టంగా రూ 78,000 వరకు రాయితీ నేరుగా బ్యాంక్ ఖాతాలో జమ అవుతుంది.

రుణం: 3 కిలో వాట్స్ వరకు ఏర్పాటు చేసుకునే వారికి ఎటువంటి పూచీకత్తు లేకుండా సుమారు 7 శాతం అతి తక్కువ వడ్డీకే బ్యాంకులు రుణాలు అందిస్తాయి.

3. వ్యవసాయ ఫీడర్ల సోలరైజేషన్:

వ్యవసాయ వినియోగదారులకు పగటిపూట నిరంతర ఉచిత విద్యుత్ అందించే లక్ష్యంతో ఫీడర్ల స్థాయిలో సోలార్ ఏర్పాటుపై రైతులకు వివరించారు.

రుణ ప్రక్రియ (లోన్ ప్రాసెస్ ):

రైతులు, వినియోగదారులు నేరుగా పీఎం సూర్య ఘర్ లేదా పీఎం - కే యు ఎస్ యు ఎం పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, దరఖాస్తు సమయంలోనే తమకు నచ్చిన బ్యాంకును ఎంచుకోవచ్చని అధికారులు తెలిపారు. ఎస్బిఐ, కెనరా బ్యాంక్, యూనియన్ బ్యాంక్ వంటి ప్రముఖ బ్యాంకులు ఈ పథకాలకు ప్రాధాన్యత క్రమంలో రుణాలు మంజూరు చేస్తున్నాయని వివరించారు. సదస్సు ముగింపులో, పథకాల వివరాలు మరియు దరఖాస్తు ఫారాలతో కూడిన కరపత్రాలను రైతులకు పంపిణీ చేశారు. విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సోలార్ శక్తిని వినియోగించుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని అధికారులు కోరారు.

# ప్రాణవాయువు అందించి గర్భిణిని కాపాడిన 108 సిబ్బంది

-సకాలంలో స్పందించి తల్లీబిడ్డలను సురక్షితంగా ఆసుపత్రికి చేర్చిన వైనం

ములుగు,మంగపేట ప్రతినిధి, మే 07 (తెలంగాణ పత్రిక):

తీవ్ర రక్తహీనత, శ్వాసకోస సమస్యలతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఒక గర్భిణిని 108 అత్యవసర సేవా సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి కాపాడారు. సుమారు మూడు గంటల పాటు వాహనంలోనే అత్యవసర చికిత్స అందిస్తూ, తల్లీబిడ్డల ప్రాణాలను కాపాడి మానవత్వాన్ని చాటుకున్నారు.

**ఘటన వివరాల్లోకి వెళ్తే:**

ఏటూరునాగారం మండలం కొండాయి గ్రామానికి చెందిన మీడియం మల్లిక (31) అనే గర్భిణి, తన ఆరవ కాన్పు కోసం నెలలు నిండకముందే ప్రసవ వేదనతో స్థానిక ఆసుపత్రికి వచ్చారు. ఆమెను పరీక్షించిన వైద్యులు, రక్త శాతం కేవలం లి3.5లి మాత్రమే ఉండటం, దానితో పాటు క్షయ వ్యాధి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు మరియు చక్కెర స్థాయిలు పెరగడాన్ని గమనించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యుల సూచన మేరకు ఆమెను తక్షణమే హన్మకొండలోని మిషన్ ఆసుపత్రికి తరలించాల్సి వచ్చింది.

**అంబులెన్స్‌లోనే పోరాటం:**

సమాచారం అందుకున్న 108 సిబ్బంది క్షణాల్లో అక్కడికి చేరుకున్నారు. గర్భిణిని వాహనంలోకి ఎక్కించుకున్న వెంటనే పైలట్ కోటి, ఈఎంటీ శివలింగం ప్రసాద్ మరియు ఆశా కార్యకర్త లక్ష్మి ప్రథమ చికిత్స ప్రారంభించారు. మార్గమధ్యలో ఆమెకు నిరంతరం ప్రాణవాయువును అందిస్తూ.. రక్తపోటు, నాడి వేగాన్ని పర్యవేక్షించారు. రక్తహీనత కారణంగా తలెత్తే ఇబ్బందులను అధిగమించేందుకు అవసరమైన మందులు, గ్లూకోజ్ అందిస్తూ సుమారు మూడు గంటల పాటు శ్రమించి సురక్షితంగా హన్మకొండ ఆసుపత్రికి చేర్చారు.

**కుటుంబ సభ్యుల కృతజ్ఞతలు:**

సకాలంలో స్పందించి, ప్రాణాపాయం నుండి కాపాడిన 108 సిబ్బందికి గర్భిణి భర్త విజయ్,



కుమార్తె కల్యాణి మరియు కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం తల్లి, కడుపులోని బిడ్డ క్షేమంగా ఉన్నట్లు సమాచారం.

# మహిళల సంక్షేమమే మా ఫౌండేషన్ లక్ష్యం





-వెల్దుర్తి మండలం లో గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ
-రాజకీయాలకు అతీతంగా సామాజిక సేవ
-నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి

వెల్దుర్తిమండల ప్రతినిధి, మే 07 (తెలంగాణ పత్రిక): గర్భిణీ స్త్రీల ఆరోగ్యం పుట్టబోయే బిడ్డల భవిష్యత్తు లక్ష్యంగా నరసాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి పిసిసి రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాగిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ మాతృదేవోభవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా ఉన్న సుమారు 170 మంది గర్భిణీ మహిళలకు ప్రోటీన్ ఐరన్ పౌష్టికాహారంతో కూడిన న్యూట్రిషన్ కిట్లను ఆయన సొంత ఖర్చులతో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గర్భిణీ మహిళలను ఉద్దేశించి మాట్లాడారు.

**ఆరోగ్యవంతమైన సమాజం కోసం కృషి:-**

గ్రామీణ ప్రాంతాల్లో సరైన పోషకాహారం లోపం వల్ల తల్లి బిడ్డలు రక్తహీనతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాలకు అతీతంగా మానవత్వంతో ఈ కార్యక్రమానికి చేపట్టినట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం సుమారు 12000 మంది గర్భిణీలకు పౌష్టికారమైన న్యూట్రిషన్ కిట్లను అందజేయాలనేది తన లక్ష్యమని వెల్లడించారు. కేవలం కిట్లు ఇవ్వడమే కాకుండా ఇంట్లో కూడా ఆకుకూరలు కూరగాయలు గుడ్లు వంటి పోషక పదార్థాలు తీసుకోవాలని మహిళలకు అవగాహన కల్పించారు. తల్లులు ఆరోగ్యంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమవుతుందన్నారు.

కాంగ్రెస్ జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి మాట్లాడారు రాజిరెడ్డి ఎన్నికల్లో ఓటమి చెందినప్పటికీ ప్రజల మధ్య ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కొనియాడారు. గతంలో పాఠశాలల్లో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు నిరుద్యోగుల కోసం జాబ్ మేళాలు నిర్వహించడం వంటి పనులు ఆయన సేవా దృక్పథానికి నిదర్శనం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి నంబూద్రి గుప్తా మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ తలారి మల్లేశం వెల్దుర్తి పార్టీ అధ్యక్షుడు మల్లేశం చారి మాజీ అధ్యక్షులు నరసింహారెడ్డి సొసైటీ డైరెక్టర్ కిష్టా గౌడ్ మరియు వివిధ గ్రామాల సర్పంచులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



ముధోల్:మే7(తెలంగాణ పత్రిక) మండలంలోని తరోడ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు. రైతులు ప్రైవేటు వ్యాపారుల దగ్గరకు వెళ్లి నష్టపోకుండా ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలన్నారు. అధికారులు కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీలత, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందరావు పటేల్, సర్పంచ్ మహమ్మద్ ఆరిఫ్ ఉద్దీన్, మాజీ జడ్పిటిసి లక్ష్మీ నర్సాగౌడ్, బీజేపీ మండల అధ్యక్షులు కోరి పోతన్న, ఏపిఎం గురు చరణ్, మాజీ సర్పంచ్ శ్వేతా రవి కిరణ్ గౌడ్, ఏవో రచన, ఏఈఓ రాణి పటేల్, సీసీ లక్ష్మణ్, గ్రామ సంఘం అధ్యక్షురాలు ముత్తు బాయి, కార్యదర్శి కదం అనసూయ, వార్డ్ సభ్యులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం అన్‌లోడింగ్‌లో జాప్యం వద్దు: అదనపు కలెక్టర్



ఇల్లంతకుంట, ఏప్రిల్ 7 తెలంగాణ పత్రిక

కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే ధాన్యాన్ని రైస్ మిల్లర్లు త్వరితగతిన అన్‌లోడింగ్ చేయించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. మండలంలోని పెద్దలింగాపూర్, అనంతారం కొనుగోలు కేంద్రాలను ఆయన గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం రాశులు, కొనుగోళ్ల వివరాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. హమాలీలను పెంచాలి కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే లారీలను వెంటనే అన్‌లోడింగ్ చేసేందుకు మిల్లుల్లో హమాలీల సంఖ్యను పెంచాలని మిల్లర్లను ఆదేశించారు. చింతలకుంటపల్లిలోని లక్ష్మీసాయి రైస్ మిల్లు, తాళ్లపల్లిలోని రాజరాజేశ్వర రైస్ ఇండస్ట్రీస్‌ను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. అన్‌లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేయడం, హమాలీల సంఖ్య పెంచడంపై మిల్లర్లకు పలు సూచనలు చేశారు

# కేటీఆర్ దిష్టి బొమ్మ దగ్ధం



-నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి

వెల్దుర్తిమండల ప్రతినిధి, మే 07 (తెలంగాణ పత్రిక): వెల్దుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం బి ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిష్టిబొమ్మను నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి మరికొంతమంది కాంగ్రెస్ నాయకులతో కలిసి దహనం చేశారు. ఈ సందర్భంగా నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ కేటీఆర్ ప్రజలను తప్పుదోవ పట్టించేలాగా పిచ్చిపిచ్చి వాక్యాలు చేస్తే తెలంగాణ ప్రజలు ఊరుకోరని హెచ్చరించారు. సొంత చెల్లెలు ఎమ్మెల్సీ కవిత రోజుకోసారి ఆరోపణలు చేస్తూ ఉంటే వాటికి సమాధానం చెప్పలేకపోతున్నారని విమర్శించారు. ఇతరులపై విమర్శలు చేసే ముందు తమ కుటుంబంలో జరుగుతున్న పరిణామాలపై స్పందించాలని సూచించారు. మీరు ఏ రకంగా మాట్లాడితే మేము కూడా అదే రకంగా సమాధానం చెప్తాం అని ఆవుల రాజిరెడ్డి స్పష్టం చేశారు. 10 సంవత్సరాలు పాలించిన బి ఆర్ఎస్ నాయకులు రాష్ట్రాన్ని దోచుకున్నారని రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీపై అసభ్యకరంగా వ్యాఖ్యలు చేస్తే ఊరుకోబొమ్మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు నంబూద్రి గుప్తా, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, తలారి మల్లేశం, వెల్దుర్తి పార్టీ అధ్యక్షుడు మల్లేశం చారి, మాజీ అధ్యక్షులు నరసింహారెడ్డి, సొసైటీ డైరెక్టర్ కిష్టా గౌడ్, మరియు వివిధ గ్రామాల సర్పంచులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



కోటగిరి తెలంగాణ పత్రిక మే 7.

కోటగిరి మండల కేంద్రానికి చెందిన నల్ల సాయిలు గత రెండు రోజుల క్రితం మృతి చెందడంతో ఆ కుటుంబ సభ్యులకు పరామర్శించి గ్రామ పెద్దలు బ్రాహ్మణగల్లి యువకులు మృతుని మిత్రులందరికీ కలిసి 68వేల 850రూపాయలను ఆర్థిక సాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు. మృతుని కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటామని భరోసా ఇస్తూ మనోధైర్యాన్ని కల్పించారు. ఈ ఆర్థిక సాయం అందజేసిన వారిలో పాల్గొన్నవారు మాజీ సర్పంచ్ పత్తి లక్ష్మణ్ గ్రామ పెద్దలు రాజు మహారాజ్ తేల్ల రవికుమార్ కప్ప సంతోష్ శ్రీనివాస్ కమ్మరి గగన్ వడ్ల రాజు నాగభూషణం అరుణ్ గౌడ్ యోగేష్ నరేందర్ శంకర్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణులు పోషకాహారం పట్ల శ్రద్ధ తీసుకోవాలి

సర్పంచ్ రావుల లావణ్య - శ్రీనివాస్



ముధోల్: 07మే(తెలంగాణ పత్రిక)

గర్భిణులు, బాలింతలు పోషకాహారం పట్ల శ్రద్ధ తీసుకోవాలని అష్ట సర్పంచ్ రావుల లావణ్య - శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని అష్ట గ్రామంలో గల ఒకటవ అంగన్వాడి కేంద్రాన్ని సర్పంచ్ తనిఖీ చేసి గర్భిణులకు, బాలింతలకు వేసవి కావడంతో నెల సరిపడు పాలు, గుడ్లు, పప్పు దినుసులు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గర్భిణులు పోషక ఆహారాన్ని తీసుకున్నట్లయితే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారన్నారు. ముఖ్యంగా పప్పు దినుసులు,ఆకు కూరగాయలు అధిక మొత్తంలో తీసుకోవాలని సూచించారు ఈకార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు దమయంతి, సంగీత, ఆయా సుజాత తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## పీఏసీఎస్ చైర్మన్ కు సన్మానం



ముధోల్: 07మే(తెలంగాణ పత్రిక)

వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా అంబేకర్ సాయిరాం గురువారం బాధ్యతలు చేపట్టారు. దీంతో మండల కేంద్రమైన ముధోల్ లో మాజీ ఎంపీపీ అయేషా అఫ్రోజ్ ఖాన్, నాయకులు పీఏసీఎస్ చైర్మన్ సాయిరాంను ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మండల రైతుల అభ్యున్నతికి, సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సమస్యలు లేకుండా కృషి చేస్తానని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తరోడ సర్పంచ్ అరిఫోద్దీన్, నాయకులు నరేష్ యాదవ్, విట్టల్ యాదవ్, అంకుష్, అమృత్, జి. విట్టల్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## కల్లాల వద్ద తడిసిన వరి, మొక్కజొన్న



ముధోల్: 07మే(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం ఈదురు గాలులతో కురిసిన అకాల వర్షానికి మొక్కజొన్న,వరి ధాన్యం కల్లాల వద్ద తడిసిపోవడంతో రైతులకు కన్నీటిని మిగిల్చింది. మండల కేంద్రంలో ఇప్పటివరకు వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించకపోవడం ఏమిటని రైతులు మండిపడుతున్నారు.అధికారుల నిర్లక్ష్యం వల్లే కొనుగోలు కేంద్రం ప్రారంభించలేదన్నారు. కల్లాల వద్ద ఆరబోసిన పంట తడిసి ముద్ద కావడంతో రైతులు లబోదిబో మంటున్నారు. తడిసిన వరి, మొక్కజొన్న లకు ఎలాంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

## పీఏసీఎస్ చైర్మన్ గా సాయిరాం



ముధోల్: 07మే(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని బీద్రెల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా అంబేకర్ సాయిరాం గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో చైర్మన్ గా పనిచేసిన తీగల వెంకటేష్ గౌడ్ బాసర సర్పంచ్ గా గెలవడం చైర్మన్ పదవికి రాజీనామా చేయడంతో వైస్ చైర్మన్ గా చేసిన సాయిరాం పీఏసీఎస్ చైర్మన్ గా బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన సాయిరాం మాట్లాడుతూ .. ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలను రైతులకు చేరవేస్తానన్నారు. సొసైటీ లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తానన్నారు. రైతు సంక్షేమానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం పాలకవర్గ సభ్యులు పీఏ సీఎస్ సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు

## సౌర విద్యుత్ పథకాలపై రైతులకు అవగాహన



ఇల్లంతకుంట మే 7 తెలంగాణ పత్రిక

99 రోజుల ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం 'వ్యవసాయ క్షేత్రాలు - సౌర విద్యుత్ కేంద్రాలు'పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. టీజీఎన్పీడీసీఎల్ రాజన్న సిరిసిల్ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రైతులకు పీఎం కుసుమ్-ఏ, పీఎం కుసుమ్-సి, పీఎం సూర్య ఘర్ పథకాలపై వివరించారు.ఈ కార్యక్రమానికి ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హార్టికల్చర్ అధికారి వినయ్, టీజీఎన్పీడీసీఎల్ ఏఈ ఆర్. నగేష్ పాల్గొని సౌర విద్యుత్ పథకాల ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలను వివరించారు.



## పట్టుదల,క్రమశిక్షణ కలిగి ఉంటే ఉన్నత శిఖరాలను సులభంగా అధిగమించవచ్చు







-టెన్త్,ఇంటర్మీడియట్ పరీక్షలలో మంచి మార్కులు సాధించిన జిల్లా పోలీసు సిబ్బంది పిల్లలను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మే 7

ఇటీవల తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన పదో తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనపరిచి మంచి మార్కులు సాధించిన జిల్లా పోలీసు అధికారులు,సిబ్బంది పిల్లలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గురువారం జరిగిన కార్యక్రమంలో ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు గల కాన్ఫరెన్స్ హాల్ నందు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మొత్తం 63 మంది పోలీస్ సిబ్బంది పిల్లలు,వారి తల్లీదండ్రులు హాజరయ్యారు.ముందుగా మంచి మార్కులు సాధించిన విద్యార్థిని,విద్యార్థులు కొంతమంది తమ తల్లీదండ్రుల కష్టాన్ని,భవిష్యత్తులో తాము సాధించాలనుకుంటున్న లక్ష్యాలను వివరిస్తూ ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకుగాను ఎస్పీ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో అహర్నిశలు కష్టపడుతూ ప్రజలకు సేవలు అందిస్తూ తమ పిల్లల భవిష్యత్తు కోసం కష్టపడుతున్న తల్లిదండ్రులు కష్టాన్ని గుర్తించాలని పిల్లలకు సూచించారు. పట్టుదల,క్రమశిక్షణ,ఆత్మ స్థైర్యం ఉంటే ఎలాంటి కష్టమైన లక్ష్యాన్నైనా సులభంగా సాధించవచ్చని అన్నారు.జీవితంలో ఎల్లప్పుడూ పాఠాలను నేర్చుకుంటూనే ఉండాలని, ప్రతి రోజు ఏదో ఒక కొత్త విషయాన్ని తెలుసుకోవడానికి ప్రయత్నిస్తూ ఉండాలని తెలిపారు.మంచి స్నేహితులను ఏర్పాటు చేసుకొని,దురలవాట్లకు దూరంగా ఉంటూ ప్రతి ఒక్కరూ ఉన్నత లక్ష్యాలకు చేరుకొని తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.పోలీస్ కుటుంబంలో పుట్టి పెరిగిన ఎస్పీ బాల్యం నుండి ఐపిఎస్ సాధించే వరకు తన గత స్మృతులను వారితో పంచుకున్నారు.అనంతరం మంచి మార్కులు సాధించి ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోలీసులు కుటుంబంలోని విద్యార్థినీ,విద్యార్థులకు ఎస్పీ ప్రశంసా పత్రాలతో పాటు మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ,చుంచుపల్లి సిఐ వెంకటేశ్వర్లు,వన్టౌన్ సీఐ కరుణాకర్,త్రీటౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి,ఎంటిఓ సుధాకర్, హోంగార్డ్స్ ఇంచార్జ్ ఆర్ఐ నరసింహారావు,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు,ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆసుపత్రులు,డయాగ్నస్టిక్ సెంటర్లకు అనుమతులు తప్పనిసరి





-నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు.

-జిల్లా కలెక్టర్ అంకిత్.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మే 7

ప్రీ కాన్సెప్షన్ అండ్ ప్రీ నేటల్ డయాగ్నస్టిక్ టెక్నిక్స్ (పి సి పి ఎన్ డి టి) చట్టం, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ అమలుపై జిల్లాస్థాయి సమీక్ష సమావేశం గురువారం జిల్లా కలెక్టర్ అంకిత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్లు, స్కానింగ్ కేంద్రాలు, ల్యాబ్ల నిర్వహణ, అనుమతులు, నిబంధనల అమలుపై సమావేశంలో సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆసుపత్రుల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్కు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న ఆసుపత్రులు, ల్యాబ్లపై కఠిన చర్యలు తీసుకుని అవసరమైతే సీజ్ చేయాలని సూచించారు. అనుమతులు లేకుండా లేదా నిబంధనలు పాటించకుండా నిర్వహిస్తున్న డయాగ్నస్టిక్ సెంటర్లు, స్కానింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు. వైద్యశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లలో ఉన్న లోపాలను గుర్తించి వారికి తగిన సూచనలు అందించాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలు, నిబంధనలు పాటించని సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే సీజ్ చేయాలని స్పష్టం చేశారు. డయాగ్నస్టిక్ సెంటర్లలో పరీక్షల ధరల పట్టిక తప్పనిసరిగా ప్రదర్శించాలని, ప్రజల నుంచి అధిక ధరలు వసూలు చేయకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అలాగే ప్రతి సంస్థలో రిజిస్ట్రేషన్ పత్రాలు, అనుమతులు, అర్హత కలిగిన సిబ్బంది వివరాలు అందుబాటులో ఉండాలని తెలిపారు . అర్హతలు లేకుండా వైద్యం నిర్వహిస్తున్న ఆర్ఎంపీ వైద్యులపై కూడా ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. అర్హతలకు మించి వైద్య సేవలు అందిస్తున్నట్లు గుర్తించినట్లయితే సంబంధిత ఫస్ట్ ఎయిడ్ సెంటర్లను వెంటనే సీజ్ చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో అక్రమ వైద్య సేవలను పూర్తిగా అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రీ కాన్సెప్షన్ అండ్ ప్రీ నేటల్ డయాగ్నస్టిక్ టెక్నిక్స్ చట్టాన్ని జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేయాలని, గర్భ లింగ నిర్ధారణ వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఎటువంటి ఉపేక్ష ఉండదని కలెక్టర్ స్పష్టం చేశారు. స్కానింగ్ సెంటర్ల రికార్డులు, రిజిస్టర్లు, ఫారమ్లను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. సమావేశంలో భాగంగా రెన్యువల్ కోసం వచ్చిన 46 దరఖాస్తులను కమిటీ పరిశీలించింది. వైద్యశాఖ అధికారులు చెక్ లిస్ట్ ఆధారంగా అన్ని ఆసుపత్రులు, ల్యాబ్లు, డయాగ్నస్టిక్ సెంటర్లు ప్రభుత్వ నిబంధనలు పాటించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన,జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్, , పాల్వంచ డి.ఎస్.పి సతీష్ కుమార్, ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాసరావు, ఎన్జీవో ప్రోగ్రామ్ ఆఫీసర్ సంజీవరావు, డాక్టర్ రాందాస్, డాక్టర్ హరీష్, డిప్యూటీ డీఎంహెచ్వో నాగలక్ష్మి, పేటీ హెల్త్ ఎడ్యుకేటర్, జూనియర్ అసిస్టెంట్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రం వద్ద లారీలు అందుబాటులో ఉండాలి

- జిల్లా కలెక్టర్ కె హైమవతి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 07 (తెలంగాణ పత్రిక):

జిల్లాలోని ప్రతి ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద లారీలు అందుబాటులో ఉండాలని, లేనియెడల కఠినచర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ కె.హైమవతి హెచ్చరించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు వేగవంతం చేయడం కోసం సివిల్ సప్లై , ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లతో సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏఎంసి మరియు గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాల్లో దాన్యం కొనుగోలు వేగవంతం చేసేందుకు సెంటర్లో అవసర నిమిత్తం లారీలను అందుబాటులో పెట్టాలని ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఏఎంసీలలో వరి ధాన్యం తో పాటు మక్కలు సైతం కొనుగోలుతో చేస్తున్నాం కాబట్టి ఎక్కువ మొత్తంలో లారీలను పెట్టాలని ఆదేశించారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో ప్రాధాన్యత ప్రకారం ఉదయం 7 గంటలకు అన్ని సెంటర్ లలో లారీలను ఉండాలని లేనియెడల జరిమానా విధించబడుతుందని ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లను ఆదేశించారు. మిల్లులకు తరలించిన ధాన్యాన్ని 6 గంటలలోపు దిగుమతి చేసుకోవాలని లేనియెడల ఆయా మిల్లర్ యజమానులను జరిమానా విధించాలని సివిల్ సప్లై అధికారులను ఆదేశించారు. డివిజన్ వారిగా ఆయా ఆర్డీవోలు పూర్తి కొనుగోలను



మానిటర్ చేస్తున్నారని, రైస్ మిల్ వద్ద రెవెన్యూ అధికారులను నియమించి ఆలస్యం కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఏ సెంటర్ లో కూడా రైతులకు ఇబ్బందులు కలగకుండా అధికారులకు కావలసిన లారీలను సప్లై చెయ్యాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్కెటింగ్ జెనరల్ మేనేజర్ అభిషేక్ సింగ్, ఆర్డీఓ రామ్మూర్తి, జిల్లా సివిల్ సప్లై అధికారి తనూజ, డిఎం సివిల్ సప్లై గోపి కృష్ణ, జిల్లా రవాణా అధికారి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కత్తి కార్తీక

దుబ్బాక, మే07(తెలంగాణ పత్రిక):

అక్బర్ పేట భూంపల్లి మండలం రామేశ్వరంపల్లి గ్రామానికి చెందిన గొల్ల యాదగిరి తల్లి గొల్ల భూమవ్వ కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించింది. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ గురువారం బాధిత కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి తడకపల్లి రజిత కుమార్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రవి, కర్ణాకర్, సతీష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# రైతుల సంక్షేమానికే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్యత

-రైతు సంక్షేమంపై కేటీఆర్ మాటలు దయ్యాలు
-వేదాలు వల్లించినట్లుగా ఉంది.
-కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద జల్లడమే బిఆర్ఎస్ పని
-రైతుల సంక్షేమం పట్ల రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తుంది.
-తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు




పెద్దపల్లి, ప్రతినిధి మే 7 ( తెలంగాణ పత్రిక )

హైదరాబాద్ అసెంబ్లీ సీఎల్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై, కాంగ్రెస్ ప్రభుత్వం పై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. రైతు సంక్షేమం గురించి కేటీఆర్ మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని అన్నారు. 10 సంవత్సరాల బీఆర్ఎస్ ఏలుబడిలో ఏనాడు రైతు సమస్యలను, రుణమాఫీ ని పట్టించుకోని కెసిఆర్, కేటీఆర్ లు ఈరోజు రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారని విజయ రమణారావు దుయ్యబట్టారు. ఏకకాలంలో దాదాపు 20వేల కోట్ల రూపాయలు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేసి దేశంలో చరిత్ర సృష్టించిందని అన్నారు. అయితే కేవలం 12 వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేసిందని కేటీఆర్ అబద్దాలు మాట్లాడటం ఆయన నైజాన్ని తెలియజేస్తుందన్నారు. ఏ గ్రామానికి వెళ్లిన రుణమాఫీ జరిగిన తీరు రైతులు చెప్తారని ఆయన స్పష్టం చేశారు. వరి వేసుకుంటే ఉరే అని కెసిఆర్ మాట్లాడారని , పత్తి, సన్నవడ్ల పంటలు వేయడం పై అయోమయం సృష్టించి రైతులను ఆగం చేశారని అన్నారు. కానీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సన్న వడ్లు పండిస్తే 1740 వేల కోట్ల బోనస్ ను చెల్లించి రైతులను ఆదుకుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో నష్టాన్ని భరిస్తూ కూడా మార్క్ఫెడ్ ద్వారా మక్కలు కొనుగోలు చేస్తూ మద్దతు ధర చెల్లిస్తూ రైతులకు అండగా నిలుస్తున్నదని చెప్పారు. రైతు సంక్షేమమే ఊపిరిగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద జల్లడమే బీఆర్ఎస్ పనిగా పెట్టుకున్నారు. రాష్ట్రంలో రైతులు పూర్తి సంతృప్తితో ఉండగా బీఆర్ఎస్ నేతలకు కడుపు మండుతోందన్నారు. ఎన్ని కుయుక్తులు పండినప్పటికీ రైతాంగం కాంగ్రెస్ పార్టీ వెన్నంటి ఉంటారని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎన్నం శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజుసారయ్య పాల్గొన్నారు

# ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్






భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మే 8

గురువారం ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ఈవీఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ అంకిత్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎంల భద్రతా ఏర్పాట్లపై ప్రతి నెలా క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగానే గురువారం గోడౌన్‌ను పరిశీలించినట్లు తెలిపారు .తనిఖీలో భాగంగా సీసీ కెమెరాల నియంత్రణ గదిని సందర్శించి, కెమెరాల పనితీరు, రికార్డింగ్ వ్యవస్థలను పరిశీలించారు. గోడౌన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని అధికారులకు సూచించారు. అనుమతి లేని వ్యక్తులను గోడౌన్ పరిసరాల్లోకి అనుమతించరాదని భద్రతా సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లను పరిశీలించి సంతకం చేశారు.ఈ తనిఖీలో కొత్తగూడెం ఆర్ డి ఓ మధు,ఎన్నికల సూపరింటెండెంట్ రంగప్రసాద్, ఎన్నికల సిబ్బంది నవీన్, సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణుల పట్ల ప్రభుత్వం వివక్ష చూపుతోంది

-- కడియాల సత్యనారాయణ తీవ్ర విమర్శలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మే 07 (తెలంగాణ పత్రిక):



నిన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వివిధ కార్పొరేషన్ చైర్మన్ పదవుల్లో నాయి బ్రాహ్మణ కార్పొరేషన్‌కు చోటు కల్పించకపోవడం తీవ్ర నిరాశకు గురి చేసిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం 500/82 జిల్లా అధ్యక్షుడు కడియాల సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో అనేకసార్లు వినతిపత్రాల ద్వారా ప్రభుత్వం దృష్టికి నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు అంశాన్ని తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. ఎన్నికల సమయంలో, సభల్లో నాయి బ్రాహ్మణ వృత్తిని ముఖ్యమంత్రి గొప్పగా కొనియాడినప్పటికీ, అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం ఆ వర్గంపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని మండిపడ్డారు. నిజంగా నాయి బ్రాహ్మణుల పట్ల ప్రేమ, శ్రద్ధ ఉంటే వెంటనే ప్రత్యేక నాయి బ్రాహ్మణ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి, ఆ కార్పొరేషన్‌కు నాయి బ్రాహ్మణ వర్గానికే చెందిన వ్యక్తిని చైర్మన్‌గా నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, ఆ నిధులు నేరుగా నాయి బ్రాహ్మణ కుటుంబాలకు చేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రాజకీయ ప్రమేయం లేకుండా కార్పొరేషన్ ద్వారా పేద నాయి బ్రాహ్మణ కుటుంబాలను ఆదుకోవాలని, వృత్తి ఆధారిత సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి నాయి బ్రాహ్మణులకు న్యాయం చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని కడియాల సత్యనారాయణ హెచ్చరించారు.

# కమలాపురంలో ఘనంగా హనుమాన్ శోభయాత్ర..



మంగపేట,మే 07( తెలంగాణ పత్రిక ):

మంగపేట మండలం కమలాపురం గ్రామంలో హనుమాన్ మాలధారణ స్వాములు, కమలాపురం గ్రామపెద్దలు, హనుమాన్ భక్తులు గురువారం శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. హనుమాన్ శోభయాత్ర ర్యాలీని భక్తఆంజనేయ స్వామి ఆలయం వద్ద హనుమాన్ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. వంద మంది హనుమాన్ భక్తులు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. హనుమాన్ ఆలయం నుండి పై సెంటర్, రామాలయం వరకు ర్యాలీ కొనసాగింది.ఈ శోభాయాత్రలో అన్ని పార్టీ ల నాయకులు పాల్గొన్నారు. ర్యాలీ సందర్భంగా దారి పొడవునా భజనలు, డప్పు వాయిద్యాలు, కళాకారులచేనృత్యాలు, జై శ్రీరామ్ నినాదాలతో వీధులన్నీ మార్మోమోగాయి. భారీ ఎత్తున యువకులు బైక్‌లపై, కాషాయపు జెండాలతో ర్యాలీలో సుమారు వెయ్యి మంది భక్తులు పాల్గొన్నారు.

## .సహకార సంఘం బాధ్యతలు స్వీకరించిన పాలకవర్గం.



మిర్యాలగూడ ప్రతినిధి//మే 7:(తెలంగాణ పత్రిక):-

హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం మిర్యాలగూడ మండలం తడకమళ్ళ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా పాదురు సంజీవరెడ్డి తోపాటు పాలకవర్గం వైస్ చైర్మన్ వీరపల్లి వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు గురువారం బాధ్యతలు చేపట్టారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గాలు గత రెండు నెలల క్రితం రద్దుకాగా పాలకవర్గాలు దీనిపై కోర్టును ఆశ్రయించారు. అయితే హైకోర్టు పాత కార్య వర్గాలని యధావిధిగా కొనసాగించాలని ఆదేశించింది. కోర్టు ఆదేశాల మేరకు తడకమళ్ళ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్గా పాదురు సంజీవరెడ్డి తిరిగి పదవి బాధ్యతలను చేపట్టారు. ఆయనతోపాటు వైస్ చైర్మన్ వీర పల్లి వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు జిల్లా నాగయ్య, బొమ్మకంటి సత్యం, వొలిశెట్టి భాస్కర్, గుండు కోటయ్య, కొండెబోయిన శ్రీనివాస్, మన్నెం కొండల్ రెడ్డి, వస్కుల సూర్యం, మచ్చ సీతారాములమ్మ, పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం చైర్మన్ పాదురు సంజీవరెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కాంటాలు వేసి కేటాయించిన మిల్లులకు ఎగుమతిచేసి రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ గోషాలకు గడ్డి తరలింపు



కోటగిరి తెలంగాణ పత్రిక మే 7.

కోటగిరి మండలంలోని ఏక్లాస్ పూర్ క్యాంప్ సుద్దులం రాంపూర్ గ్రామాల రైతులు బోధన్ ఏక చక్రేశ్వర గోశాలకు గడ్డి కట్టలను గ్రామ యువకులు రైతులు దాతలుగా ముందుకు వచ్చి ఏడు ట్రాక్టర్ల గడ్డిని విరాళంగా అందజేశారు. ఇటీవల అగ్ని ప్రమాదం సంభవించడంతో గోశాలలోని ఉన్న సుమారు 1500 గడ్డివాములు దగ్ధం కావడంతో అది తెలుసుకున్న మూడు గ్రామాల రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గోశాలలో ఉన్న గోవుల కోసం గడ్డిని తరలించారు. ఈ కార్యక్రమంలో దొండిబా మహారాజ్ శివ ప్రకాష్ గోవింద్ శ్రీకాంత్ సుధాకర్ సాయినాథ్ రవి మహేష్ చంద్రకాంత్ బాబు వెంకట్రావు హన్మండ్లు అనిల్ విజయ్ మధు ప్రవీణ్ మనోహర్ గంగేశ్వర్ రాజేందర్ ప్రవీణ్ విజయ్ ఫన్నీ పవన్ అనిల్ సుబ్బన్న మహేష్ సురేష్ గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు

## యాదవ కార్పొరేషన్ కు 5000 కోట్ల నిధులు కేటాయించాలి.

హైదరాబాద్, మే 07



యాదవ జేఏసీ ఆధ్వర్యంలో చేస్తున్న పోరాటానికి రాష్ట్ర ప్రభుత్వం స్పందించి యాదవ కార్పొరేషన్ ను ఏర్పాటు చేసిందని యాదవ జేఏసీ చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు.నూతనంగా నియామకమైన కార్పొరేషన్ చైర్మన్లు రఘునాథ్ యాదవ్ కు,గజ్జి భాస్కర్ యాదవ్ కు,చరణ్ కౌశిక్ యాదవ్ కు, భాష వేణుగోపాల్ యాదవ్, సరితకు అజయ్ కుమార్ యాదవ్ శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ యాదవ కార్పొరేషన్ కు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 5000 కోట్ల నిధులను కేటాయించాలన్నారు.నూతనంగా నియామకమైన కార్పొరేషన్ చైర్మన్లు తమకు అప్పగించిన పదవిని సక్రమంగా నిర్వహించాలన్నారు.యాదవుల అభివృద్ధి,సంక్షేమం కోసం పాటు పడాలన్నారు.యాదవ జేఏసీ ఆధ్వర్యంలో యాదవుల సమస్యలపై పోరాటం చేసి హక్కులను సాధించే వరకు యాదవ జేఏసీ పోరాటం చేస్తుందన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



# 'వైన్స్' సిండికేట్ దందా.. వినియోగదారుల ఆందోళన

- వెల్ట్ షాపులకే మద్యం కేటాయింపు.. సామాన్యులకు తప్పని తిప్పలు
- కూల్ బీర్ల కోసం కటకట.. నిలదీస్తే యజమాని దురుసు ప్రవర్తన
- మణికంఠ వైన్స్‌కు తాళం వేసిన వినియోగదారులు




తెలంగాణ పత్రిక చారకొండ, మే 07:

నాగర్ కర్నూలు జిల్లా చారకొండ మండల కేంద్రంలో మద్యం విక్రయాల తీరు వివాదాస్పదంగా మారింది. వైన్స్ యజమానులు సిండికేట్‌గా మారి సామాన్య వినియోగదారులకు ఇబ్బంది కల్గిస్తున్నారంటూ ఆందోళన వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఒక వైన్స్‌ను కేవలం బెల్ట్ షాపులకే పరిమితం చేయడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ గురువారం వైన్స్‌కు తాళం వేశారు.

**అసలేం జరిగిందంటే..**

మండల కేంద్రంలో రెండు వైన్స్‌లు ఉన్నప్పటికీ, యజమానులు కుమ్మక్కై సిండికేట్ గా మారి ఒకే చోట విక్రయాలు జరుపుతున్నారు. రెండో వైన్స్ నుండి కేవలం గ్రామాల్లోని బెల్ట్ షాపులకు మాత్రమే స్టాక్ తరలిస్తున్నారు. ప్రస్తుతం ఎండలు ముదురుతుండటంతో బీర్లకు విపరీతమైన డిమాండ్ ఉంది. అయితే, ఒక్క షాపులోనే అమ్మకాలు సాగిస్తుండటంతో కూల్ బీర్ల కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని, దీంతో అధిక ధరలు వెచ్చించి బెల్టు దుకాణాలలో కొనుగోలు చేయాల్సి వస్తుందని వినియోగదారులు మండిపడుతున్నారు.

**యజమాని తీరుపై ఆగ్రహం..**

నిబంధనల ప్రకారం రెండు వైన్స్ లలో మద్యం విక్రయించాలని కేవలం ఒక వైన్స్ లో రిటైల్ గా మరొక వైన్స్ లో బెల్టు దుకాణాలకు విక్రయిస్తున్నారని.. ఎందుకు రెండు వైన్స్ లలో బీర్లు విక్రయించడం లేదని సిబ్బందిని స్థానికులు ప్రశ్నించగా, వారు యజమానితో మాట్లాడాలని సూచించారు. వినియోగదారులు యజమానితో ఫోన్లో మాట్లాడగా సమస్యను పరిష్కరించాల్సింది పోయి వారిపై దురుసుగా ప్రవర్తించడంతో వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ మణికంఠ వైన్స్ కు తాళం వేసి ఆందోళన చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వినియోగదారులతో మాట్లాడి ఏదైనా ఫిర్యాదు ఉంటే చట్టపరంగా వెళ్లాలని, షాపులు మూయించడం సరికాదని సూచించి సిబ్బందితో తాళాలు తీయించారు. అనంతరం పోలీసులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించి, సిండికేట్ దందాను అరికట్టి, సామాన్య వినియోగదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు.

# తొర్రూరులో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

- డబుల్ బెడ్‌రూం ఇళ్ల పరిశీలన
- పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశం
- వెలికట్టె ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ



పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :

మహబూబాబాద్ జిల్లాలో అభివృద్ధి పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తొర్రూరు పట్టణంలో నిర్మాణం పూర్తి చేసుకుని లబ్ధిదారులకు పంపిణీకి సిద్ధంగా ఉన్న రెండు పడకల గదుల ఇళ్లను పరిశీలించిన కలెక్టర్, మిగిలి ఉన్న పెండింగ్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి త్వరితగతిన లబ్ధిదారులకు అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇళ్ల వద్ద మౌలిక వసతుల కల్పన, పరిసరాల పరిశుభ్రత, తాగునీరు, విద్యుత్ వంటి సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అనంతరం వెలికట్టేలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా కొనసాగాలని అధికారులను ఆదేశించారు. కేంద్రంలో ధాన్యం తూకం, నాణ్యత ప్రమాణాలు, గన్నీ బ్యాగుల అందుబాటు, రైతులకు కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో సంక్షేమ పథకాల అమలు, రైతులకు అందుతున్న సేవలపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

# 72 ఎకరాల ప్రభుత్వ భూమి తిరిగి ప్రభుత్వ ఆధీనం







- ప్రభుత్వ భూములపై అక్రమ కబ్జాలు, రిజిస్ట్రేషన్లపై కఠిన చర్యలు
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి మే-07 ( తెలంగాణ పత్రిక )

ధర్మపురి శాసన సభ్యులు, సంక్షేమ శాఖ మంత్రి అడూరి లక్ష్మణ్ కుమార్ సమర్పించిన ఫిర్యాదు మేరకు ధర్మారం మండలం బొమ్మారెడ్డిపల్లి శివారు సర్వే నెం. 679లో జరిగిన చట్టవిరుద్ధ లావాదేవీలు, అక్రమ రిజిస్ట్రేషన్లపై విచారణ చేపట్టి ప్రభుత్వం తగు చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షగురువారం ఒక ప్రకటనలో తెలిపారు.తేదీ 16.05.2025న సమర్పించిన ఫిర్యాదుపై రెవెన్యూ శాఖ మంత్రి ఆదేశాల మేరకు రెవెన్యూ డివిజనల్ అధికారి, పెద్దపల్లి ని విచారణ అధికారిగా నియమించగా, వారు సమర్పించిన నివేదికలో సర్వే నెం. 679 మొత్తం 670.22 ఎకరాల ప్రభుత్వ పరంపోగు భూమి అని వెల్లడైనట్లు తెలిపారు.1347 ఫాసలీ సంవత్సరంలో దేవి పెద్ద లచ్చిగా అనే వ్యక్తికి 72.03 ఎకరాల భూమిపై తాత్కాలిక సాగు అనుమతి మాత్రమే ఇచ్చినట్లు, ఎటువంటి అసైన్మెంట్ జరగలేదని విచారణలో తేలినట్లు పేర్కొన్నారు. తాత్కాలిక అనుమతిని ఆసరాగా చేసుకుని వారి వారసులు అక్రమంగా రెవెన్యూ రికార్డుల్లో పేర్లు నమోదు చేయించుకున్నట్లు గుర్తించినట్లు తెలిపారు.అదేవిధంగా ఆ భూములను తదుపరి 11 మంది ఇతరులకు చట్టవిరుద్ధంగా రిజిస్ట్రేషన్లు, పట్టా మార్పిడులు చేసినట్లు విచారణలో బయటపడినట్లు తెలిపారు. సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేసి విచారణ నిర్వహించిన అనంతరం వారి పట్టాదారు హక్కులు చెల్లవని నిర్ధారిస్తూ కార్యావర్తనములు నెం. జు3/434/2026, తేదీ 27.04.2026 ద్వారా సమాచారం అందజేసి, 72.03 ఎకరాల భూమిని ప్రభుత్వ ఖాతాకు బదిలీ చేసినట్లు వెల్లడించారు.తదనంతరం ఆ భూమిని తహశీల్దార్, ధర్మారం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వ భూమి ఆక్రమణ చట్టరీత్యా శిక్షార్హమని హెచ్చరిస్తూ హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.జిల్లాలో ఎవరైనా ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించి ఉన్నా, అక్రమ రిజిస్ట్రేషన్లు లేదా పట్టా మార్పిడులు చేసుకుని ఉన్నా, ఫోర్జరీ పత్రాలతో ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని ఉన్నా స్వచ్ఛందంగా సంబంధిత తహశీల్దార్ల ద్వారా ప్రభుత్వానికి అప్పగించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.లేనిపక్షంలో గుర్తించిన వెంటనే అక్రమ పట్టాలను రద్దు చేసి భూములను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవడంతో పాటు సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ చర్యలు కూడా తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.

# ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్లకు అనుమతులు తప్పనిసరి

- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : జిల్లా కలెక్టర్ అంకిత్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మే 07: (తెలంగాణ పత్రిక)

జిల్లాలో నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్లు, స్కానింగ్ కేంద్రాలు, ల్యాబ్‌లు ప్రభుత్వ అనుమతులు తప్పనిసరిగా పొందాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అంకిత్ హెచ్చరించారు. ప్రీ కాన్సెప్షన్ అండ్ ప్రీ నేటల్ డయాగ్నస్టిక్ టెక్నిక్స్ , చట్టం, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ అమలుపై గురువారం నిర్వహించిన జిల్లాస్థాయి సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రుల దరఖాస్తులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్‌కు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న ఆసుపత్రులు, ల్యాబ్‌లపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైతే సీజ్ చేయాలని సూచించారు. అనుమతులు లేకుండా లేదా నిబంధనలు పాటించకుండా నిర్వహిస్తున్న డయాగ్నస్టిక్ సెంటర్లు, స్కానింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు. వైద్యశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లలో ఉన్న లోపాలను గుర్తించి తగిన సూచనలు అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలు పాటించని సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. డయాగ్నస్టిక్ సెంటర్లలో పరీక్షల ధరల పట్టికను తప్పనిసరిగా ప్రదర్శించాలని, ప్రజల నుంచి అధిక ధరలు వసూలు చేయకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ప్రతి సంస్థలో రిజిస్ట్రేషన్ పత్రాలు, అనుమతులు, అర్హత కలిగిన సిబ్బంది వివరాలు అందుబాటులో ఉండాలని తెలిపారు. అర్హతలు లేకుండా వైద్యం నిర్వహిస్తున్న ఆర్ఎంపీ వైద్యులపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. అర్హతలకు మించి వైద్య సేవలు అందిస్తున్నట్లు గుర్తిస్తే సంబంధిత ఫస్ట్ ఎయిడ్ సెంటర్లను వెంటనే సీజ్ చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో అక్రమ వైద్య సేవలను పూర్తిగా అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రీ కాన్సెప్షన్ అండ్ ప్రీ నేటల్ డయాగ్నస్టిక్ టెక్నిక్స్ చట్టాన్ని జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేయాలని, గర్భ లింగ నిర్ధారణ వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఎటువంటి ఉపేక్ష ఉండదని కలెక్టర్ హెచ్చరించారు. స్కానింగ్ సెంటర్ల రికార్డులు, రిజిస్టర్లు, ఫారమ్‌లను సక్రమంగా



నిర్వహించాలని సూచించారు. సమావేశంలో భాగంగా రెన్యువల్ కోసం వచ్చిన 46 దరఖాస్తులను కమిటీ పరిశీలించింది. చెక్‌లిస్ట్ ఆధారంగా అన్ని ఆసుపత్రులు, ల్యాబ్‌లు, డయాగ్నస్టిక్ సెంటర్లు ప్రభుత్వ నిబంధనలు పాటించేలా చర్యలు చేపట్టాలని వైద్యశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్, పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్, ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాసరావు, ఎన్జీవో ప్రోగ్రామ్ ఆఫీసర్ సంజీవరావు, డాక్టర్ రాందాస్, డాక్టర్ హరీష్, డిప్యూటీ డీఎంహెచ్‌వో నాగలక్ష్మి, బేబీ హెల్త్ ఎడ్యుకేటర్, జూనియర్ అసిస్టెంట్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



- అత్య ఆధునిక మైన వైద్య పరికరాలు
- పూర్తిస్థాయిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి
- రూ.39 లక్షల విలువైన నూతన వైద్య పరికరాల ఏర్పాటు పూర్తి

పెద్దపల్లి, ప్రతినిధి మే 07 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఆధునిక వైద్య పరికరాలను పూర్తిస్థాయిలో వినియోగించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.గురువారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆకస్మికంగా తనిఖీ చేసి వివిధ విభాగాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ఆసుపత్రికి కొత్తగా వచ్చిన సుమారు రూ.39 లక్షల విలువైన వైద్య పరికరాల ఏర్పాటు పూర్తయ్యిందని తెలిపారు. చిన్నపాటి సాంకేతిక ప్రక్రియలు పూర్తి చేసిన అనంతరం ప్రభుత్వ విప్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన పరికరాలను పూర్తిస్థాయిలో వినియోగించి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రతిరోజూ సుమారు వెయ్యి మంది ఓపీ రోగులు ఆసుపత్రికి వస్తున్నందున వారికి అవసరమైన అన్ని సేవలు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫార్మసీ విభాగాన్ని పరిశీలించి మందుల లభ్యతపై ఆరా తీశారు. అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని



అధికారులను ఆదేశించారు.ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన స్లిట్ ల్యాంప్, 90డి లెన్స్, సి-ఆర్మ్ మిషన్, యూరాలజీ పరికరాలు, స్పిరోమీటర్, ఆడియోమీటర్, ఫైబర్ ఆప్టిక్ లారింగోస్కోప్, డెర్మా చెయిర్, అల్ట్రాసౌండ్ మిషన్, హీటింగ్ ప్యాడ్, చెస్ట్ వైబ్రేటర్, రూట్ కెనాల్ చికిత్సకు అవసరమైన ఎండోమోటర్, మైక్రోమోటర్ హ్యాండ్ పీస్ తదితర ఆధునిక పరికరాల వినియోగంపై కలెక్టర్ అధికారులతో సమీక్షించారు.ఈ తనిఖీలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. శ్రీధర్, వైద్యులు, తదితరులు, పాల్గొన్నారు.

# ట్రాక్టర్లతో వడ్ల రవాణాకు గ్రీన్ సిగ్నల్





-ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో తాహసిల్దార్ కు వినతి పత్రం అందజేత
-మాజీ శాసనసభ్యులు కటకం మృత్యుంజయం ప్రత్యేక చొరవ
-ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో మృత్యుంజయం కు సన్మానం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 7

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేటలో మండల కేంద్రంలో రైతులకు ట్రాన్స్పోర్ట్ విషయంలో ఇబ్బంది అవుతుందని లారి అసోసియేషన్ వాళ్ళతో మాట్లాడి గంభీరావుపేటలో ట్రాక్టర్లు నడపాలని తహసిల్దార్ కి లారి అసోసియేషన్ అధ్యక్షుల వారికి వినతి పత్రాన్ని ట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అందించారు అట్టి వినతిపత్రంలో లారీ అసోసియేషన్ వారు ఎవిధంగా ట్రాక్టర్లలు పెట్టుకోమని అంటున్నారు అనే విషయంపై తహసిల్దార్ కు ట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు తెలపడం జరిగింది ఇట్టి విషయాన్ని మాజీ శాసనసభ్యులు స్థానికులు కటకం మృత్యుంజయం పంతులు దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే స్పందించి ట్రాక్టర్లను నడపడానికి సివిల్ సప్లై కమిషనర్ తో మాట్లాడడంతో ట్రాక్టర్లతో వడ్ల రవాణాను చేసుకోవడానికి అనుమతి ఇవ్వడం జరిగింది అడగగానే తమ సమస్యను పరిష్కరించిన కటకం మృత్యుంజయం పంతులను ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు తమకు సహకరించిన తహసిల్దార్ మారుతి రెడ్డి సివిల్ సప్లై అధికారులకు లారీ అసోసియేషన్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ట్రాక్టర్ యూనియన్ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీ సాయిరామ అసోసియేషన్ అధ్యక్షులు గంట శ్రీనివాస్ ఉపాధ్యక్షులు గొల్లపల్లి తిరుపతి ప్రధాన కార్యదర్శి మరవిని మహేష్ గౌరవ అధ్యక్షులు పెద్దవిని రాజ మల్లయ్య ఇరవైని సత్యం గంట రమేష్ ఎగదండి మహేష్ టేక్ మల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

-పౌర సరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) మే 7



రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర గురువారం జగిత్యాల జిల్లాలో పర్యటించారు.2025-26 యాసంగి రబీ సీజన్‌కు సంబంధించి జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు,రైస్ మిల్లులను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లాలోని పూడూరు గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కమిషనర్, రైతులతో నేరుగా మాట్లాడారు.ధాన్యం సేకరణలో ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. తూకంలో తేడాలు లేకుండా చూడాలని, రైతులకు కనీస మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకొని ధాన్యం కొనుగోళ్లు వేగవంతం అయ్యేలా, రైతులకు అన్ని రకాల అవగాహనాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో జాప్యం జరగకుండా ఉండేందుకు మిల్ ట్యాగింగ్ ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించేలా రవాణా సౌకర్యాలను పర్యవేక్షించాలని సూచించారు. జిల్లాలోని నూకపెల్లి గుణ గంగన్ రైస్ మిల్లును సందర్శించి, అక్కడ ధాన్యం నిల్వ సామర్థ్యం మరియు మిల్లింగ్ ప్రక్రియను పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా కస్టమ్ మిల్లింగ్ రైస్ అప్పగించాలని మిల్లర్లకు సూచించారు.జిల్లా యంత్రాంగం,పౌర సరఫరాల అధికారులు సమన్వయంతో పనిచేసి, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు.తేమ శాతం విషయంలో రైతులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.ఈ పర్యటనలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్ లత, పౌర సరఫరాల శాఖ జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బీసీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించండి

-ఈనెల 10న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ లేఖ బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్

మిర్యాలగూడ ప్రతినిధి//మే 7:(తెలంగాణ పత్రిక):-



ఈనెల 10న ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ పర్యటన సందర్భంగా బీసీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ బహిరంగ లేఖను విడుదల చేసి అనంతరం బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల మాట్లాడుతూ జనగణనలో బీసీ కులగణన చేయాలి దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కలు సేకరిస్తున్న సందర్భంగా అందులో ఎస్సీ ఎస్టీల వివరాలు సేకరిస్తున్నారు కానీ బీసీల వివరాలు సేకరించడం లేదు వెంటనే జనగణనలో బీసీలను చేర్చాలి. చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలు అసెంబ్లీ మరియు పార్లమెంట్ లో 20శాతం కూడా దాటడం లేదని జనరల్ స్థానాలని అగ్రకులాలకి రిజర్వ్ అయ్యాయని బీసీలు చట్టసభలలోకి అడుగుపెట్టడం లేదని విచారం వ్యక్తం చేశారు.బీసీలు ఎమ్మెల్యేలుగా ఎంపీలుగా కావాలంటే కచ్చితంగా చట్టసభల్లో రిజర్వేషన్లు ఉండాల్సిందేనని అన్నారు. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించండి. బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి కేంద్రంలో బర్రెలకు గొర్రెలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖలు ఉంటాయి గాని బీసీలకు మంత్రి శాఖ లేకపోవడం బాధాకరం వెంటనే బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి. ఎస్సీ,ఎస్టీల మాదిరిగా బీసీలకు కూడా అట్రాసిటీ చట్టం వర్తింపజేయాలి గ్రామాలలో చిన్నచిన్న కులాలను కులవృత్తి చేసుకునే వారిని కులాల పేరుతో అవమానకరంగా పిలుస్తూ దాడులు చేస్తున్నారని బీసీలకు కూడా అట్రాసిటీ చట్టం ఉండాల్సిందేనని అన్నారు.బీసీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి ప్రధాని నరేంద్ర మోడీ అభినవ పూలేగా చరిత్రలో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రబెల్లి దుర్గయ్య రజక, బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్, బీసీ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉరిబండి శ్రీనివాస్ యాదవ్, బీసీ యువజన సంఘం పట్టణ సెక్రటరీ బంటు సైదులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యాలయంలో రికార్డుల దొంగతనం జరగడం బాధాకరం

-ప్రత్యేక అధికారి హయాం తాలూఖా రికార్డుల అపహరణ చేసిన వారు ఎంతటి వారైనా శిక్షించాలి సర్పంచ్ - రమాదేవి

తెలంగాణ పత్రిక/దమ్మపేట(మే 07)



దమ్మపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం ఫైళ్ల అపహరణ చేసిన వారు ఎంతటి వారైనా వారిని శిక్షించాలి అని, పంచాయతీ కార్యాలయం తాళాలు పగలగొట్టి దొంగిలించే వారు రేపు ఇంకా విలువైన వాటిని దొంగిలించడానికి వెనుకాడరు అని, జరిగిన పాలక వర్గ సమావేశంలో సభ్యులు అందరూ భవిష్యత్తులో ఇలాంటి దురదృష్టకర సంఘటనలు జరగకుండా జాగ్రత్త చర్యలు తీసుకునేవిధంగా కార్యదర్శి బండి అనంత కుమార్ కి తెలియజేశాం అని సర్పంచ్ పగడాల రమాదేవి, వార్డు సభ్యులు దారా రమేష్ గురువారం పంచాయతీ కార్యాలయంలో జరిగిన పాలక వర్గ సమావేశంలో తెలియజేశారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, రూపా రాంబాబు, గోళ్ళ భవాని కృష్ణ యాదవ్, బత్తుల సాయి, పసుమర్తి కుసుమాంబ, దాసరోజు సరిత, బద్దె వెంకటలీల, పూనెం పోలమ్మ, చిన్నశెట్టి నాగలక్ష్మి పాల్గొన్నారు.

# బీడీ కార్మికుల వేతనాలచర్చలు సఫలం

-బీడీ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ రమ



కామారెడ్డి, మే 07, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

బీడీ సంఘాలకు నిజాంబాద్ బీడీ మ్యానుఫ్యాక్చర్ అసోసియేషన్ కు హైద్రాబాద్ లోని స్వాగత్ గ్రాండ్ హోటల్లో గురువారంచర్చలు జరిగాయి.ఈ చర్చలలో వెయ్యి బీడీలకు ప్రస్తుతమిస్తున్న కూలి రేట్లపై ఆరు రూపాయలు పెంచడానికి ఒప్పందం కుదిరినది గతంలో ఇస్తున్న 268.31 పైసల పైన ఆరు రూపాయలు పెంచడం జరిగింది మొత్తం 1000 బీడీలకు అన్ని కలుపుకొని రూ,275.22 పైసలు లభిస్తాయి.ప్యాకర్స్ కు నెలకు రూ 4500/-, నెలవేతనాలు పొందే కార్మికులకు రూ 2200/- పెరుగుతాయి.ఈ ఒప్పందము మే ఒకటి 2026 నుండి 30 ఏప్రిల్ 2028 వరకు రెండు సంవత్సరాలు అమలులో ఉండగలదు ఈ చర్చలలో యజమానుల వైపు నుండి అసోసియేషన్ అధ్యక్షులు హితేంద్ర ఉపాధ్యాయ, జనరల్ సెక్రెటరీ ధర్మేంద్ర గాంధీ, రష్మికాంత్ పటేల్, యూనియన్ల వైపు నుంచి బీడి ఒసిగార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గోపాలస్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్ రమ, సిఐటి యువివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో అటవీ శాఖ పెద్ద తలలు

-రూ 3. 5లక్షలు లంచం తీసుకుంటు ఏసీబీ కి చిక్కిన భద్రాచలం ఎఫ్ డి ఓ, డి ఆర్ ఓ
-ఏసీబీ డి ఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలో దాడి



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మే 7

ఒక రోడ్డు వేస్తుండగా కొన్ని చెట్లు కట్ కావడం తో వాటి గురించి కేసు నమోదు చేయకుండా ఉండేందుకు భద్రాచలం అటవీ శాఖ ఎఫ్ డి ఓ సుజాత రూ పది లక్షలు డిమాండ్ చేసి గురువారం రూ 3.5 లక్షలు లంచం తీసుకుంటు ఉండగా ఏసీబీ డి ఎస్పీ వై రమేష్ ఆధ్వర్యంలో ఆమెను, చర్ల ఇంచార్జ్ డి ఆర్ ఓ కృష్ణయ్య ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. చర్ల మండలం పూసుగుప్ప ప్రాంతం లో రోడ్డు వేస్తుండగా పొరపాటున చెట్లు దెబ్బ తిన్నాయి ఈ ఎపిసోడ్ లో ఎఫ్ డి ఓ సుజాత పది లక్షలు డిమాండ్ చేసి భద్రాచలం కార్యాలయం లో 3.5 లక్షలు లంచం తీసుకుంటు డి ఆర్ ఓ తో పాటు పట్టుబడ్డారు.గతం లో కూడా కొత్తగూడెం అటవీ అభివృద్ధి సంస్థ జిల్లా అధికారి మూడున్నర లక్షలు లంచం తీసుకుంటు పట్టుబడ్డారు. అటవీ శాఖ లో అవినీతి పేరుకుపోయింది.

# కోలనులో పడి యువకుడి మృతి

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 7



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలోని హనుమాన్ దేవాలయం ముందు ఉన్న కొలనులో హనుమాన్ దీక్ష తీసుకున్న యువకుడు నీరడీ వినయ్ తండ్రి సత్యనారాయణ వయస్సు 16 కులం ముదిరాజ్ గ్రామం అంచనూర్ మండలం దోమకొండ జిల్లా కామారెడ్డి చెందిన యువకుడు సిద్దిపేటలో అమ్మమ్మ దగ్గర ఉంటాడు హనుమాన్ దీక్ష తీసుకున్న వినయ్ 9 మందితో కలసి మల్లారెడ్డిపేటకు వచ్చారు కొలనులో స్నానం చేస్తుండగా అతనికి ఈత రాకపోవడంతో నీరెడీ వినయ్ చనిపోయాడు అతని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపారు.

## సింగరాజు పల్లి లో గద్దర్ విగ్రహం నెలకొల్పాలి



దేవరుప్పుల, ఏప్రిల్ 7 (తెలంగాణ పత్రిక):



ప్రజాయుద్ధ నౌక గద్దర్ విగ్రహాన్ని సింగరాజు పల్లి గ్రామంలో నెలకొల్పాలని ప్రజా కవి, గాయకుడు సురేష్ మహాజన్ కోరారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ కొండా ఊర్మిళ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ గద్దర్ విగ్రహం నెలకొల్పడానికి గ్రామంలో అందరూ కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## అంతరించిపోతున్న అడవి జంతువులను సంరక్షించండి



కొత్తగూడ మండల ప్రతినిధి:- మే 07. (తెలంగాణ పత్రిక):-

మహబూబాబాద్ జిల్లా, అంతరించిపోతున్న అడవి జంతువులను కాపాడండి. పాకాల అభయారణ్యంలో గత 40 సంవత్సరాల క్రితం అనేక రకాల అడవి జంతువులు ఉండేవి. అడవి కే వన్నెతెచ్చిన అడవి జంతువుల జీవనం ప్రశ్నార్థకం అయింది. ఒకవైపు అడవులు అంతరించిపోవడం మరోవైపు వేటగాళ్ల వేటకు దుప్పులు, కొండ గొర్రెలు, సాంబార్ అనేక జంతువులు ఉన్నాయి. అటవీ ఆవరణ వ్యవస్థలో వాటి యొక్క పాత్ర అమోఘం. ఇప్పుడు అవి అంతరించిపోవడం వలన పర్యావరణానికి పెనుముప్పుగా దాపురించింది. అది గమనించిన ప్రభుత్వం అటవీ శాఖ వారు రహదారుల వెంట అడవి జంతువుల చిత్రపటాలను వేసి, అటవీ జంతువులపై ప్రేమ దయ కలిగి ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించడం అభినందనీయం. మనసులకు జీవించే హక్కు ఎంత ముఖ్యమో?, అటవీ జంతువులకు కూడా అంతే ముఖ్యం. ఇప్పటికైనా ప్రజలు ఈ వేసవికాలంలో పక్షులు, జంతువులకు అడవులలో మీరు ఆహారము, నీటి వసతి లభించే విధంగా సహాయక చర్యలకు సహకరించాలని , ప్రొఫెసర్ ఈసం నారాయణ జంతు ప్రేమి కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్ వారు కోరుతున్నారు.

## మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి బాధ్యతలు స్వీకరణ



మిర్యాలగూడ ప్రతినిధి//మే 7:(తెలంగాణ పత్రిక):-

నల్గొండ జిల్లా మిర్యాలగూడ ఆర్డీవో గా ఎస్ రమణారెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. మిర్యాలగూడకు సబ్ కలెక్టర్ తొలగిస్తూ ప్రభుత్వం ఇటీవలే ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు దేవరకొండలో ఆర్డిఓ విధులు నిర్వహిస్తున్న రమణారెడ్డిని ప్రభుత్వం నియమించింది. బాధ్యతలు స్వీకరించిన ఆర్డీవోకు అధికారులు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం వారు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలో గాని గ్రామాలలో ఎలాంటి సమస్యలైన తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా చూస్తానని వారు అన్నారు. ప్రతి ఒక్క ప్రభుత్వ పథకం ప్రజలకు అందే విధంగా కృషి చేస్తానని అన్నారు.

## వేసవిలో పశువుల సంరక్షణపై అవగాహన కార్యక్రమ పోస్టర్ల ఆవిష్కరణ

కామారెడ్డి ,మే 7,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ ప్రభుత్వం వైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో వేసవిలో పశువుల సంరక్షణ, యాజమాన్యంపై అవగాహన కల్పించేందుకు రూపొందించిన పోస్టర్లు, కరపత్రాలను గురువారం కామారెడ్డి జిల్లా కలెక్టరేట్లోని ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారులు, సంబంధిత సిబ్బంది




పాల్గొన్నారు. వేసవి కాలంలో పశువులకు తగిన ఆహారం, తాగునీరు, నీడ, ఆరోగ్య సంరక్షణ చర్యలపై రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా 2026 మే 8న జిల్లాలో పశువుల ఆరోగ్య శిబిరాలు, మేలుజాతి పశువుల అభివృద్ధి, కృత్రిమ గర్భాధానం, పశు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. రైతులు ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## వర్షాకాల సన్నద్ధతపై జిల్లా స్థాయి సమీక్ష, ఫ్లడ్ మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహణ

కామారెడ్డి, మే 7, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వరదల నివారణ, విపత్తు నిర్వహణ చర్యలపై రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత జిల్లా అధికారులతో రాష్ట్ర స్థాయి సమన్వయ సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశంలో కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తో పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొని, జిల్లాలో చేపట్టాల్సిన ముందస్తు చర్యలు, వరదల సమయంలో సమర్థవంతమైన స్పందన, విపత్తు నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను సమీక్షించారు. వర్షాకాల సన్నద్ధతలో భాగంగా కామారెడ్డి జిల్లాలో 2026 మే 18న జిల్లా స్థాయి ఫ్లడ్ మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ,




పంచాయతీరాజ్, ఇరిగేషన్, మున్సిపల్ పరిపాలన, విద్యుత్, గ్రామీణ నీటి సరఫరా శాఖలతో పాటు ఇతర అత్యవసర సేవల విభాగాలు పాల్గొంటాయి. ఈ మాక్ ఎక్సర్‌సైజ్ ద్వారా శాఖల మధ్య సమన్వయం, అత్యవసర పరిస్థితుల్లో స్పందన విధానాలు, ప్రజల తరలింపు ప్రక్రియ, రక్షణ చర్యలు, సహాయక కార్యక్రమాలు, కమ్యూనికేషన్



వ్యవస్థలు,వరదల సమయంలో చేపట్టాల్సిన మొత్తం సన్నద్ధతను పరీక్షించనున్నారు. జిల్లా ప్రజలు ఫ్లడ్ మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహణ సమయంలో ఎలాంటి ఆందోళన చెందవద్దని, ఇది ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించే సన్నద్ధత కార్యక్రమం మాత్రమేనని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# బీడీ కార్మికుల చర్చలు సఫలం

- -వెయ్యి బీడీ లకు 6,రూ,లు పెంపు
- -మొత్తం వెయ్యి బీడీ లకు 275-22,పై,లు,
- -మే,1 నుండి బీడీ కార్మికులకు అమలు.
- -యస్, సిద్దిరాములు
- -తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ

కామారెడ్డి ,మే 7, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి)

తెలంగాణ రాష్ట్రములోని నిజామాబాదు, కామారెడ్డి, ఆదిలాబాదు, నిర్మల్, కరీంనగర్, జగిత్యాల, సిరిసిల్ల, మెదక్ సిద్దిపేట తదితర జిల్లాలో బీడీ పరిశ్రమ లో పనిచేయు బీడీ కార్మికుల కు ప్యాకర్లకు,బట్టి, చటన్, నెలసరి ఉద్యోగులకు ప్రతి రెండు సంవత్సరాలకు బీడీ యాజమాన్యం కార్మిక సంఘాల తో చర్చలు జరిపి వేతనాలు పెంచావల్సి ఉం టుంది, పాత వేతన ఒప్పందం తేదీ-30-4-2026 నాటికి ముగిసింది, తేదీ-1-5-2026 నుండి నూతన వేతన ఒప్పందం బీడీ యాజమాన్యం కార్మిక సంఘాలతో చేసుకోవాల్సి ఉంటుంది, మా తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ రాష్ట్ర కమిటీ నుండి మార్చి 23, 2026 న తెలంగాణ బీడీ యాజమాన్య సంఘంకు డిమాండ్ నోటీసు ఇవ్వడం జరిగింది, ఇతర బీడీ కార్మిక సంఘం కూడా డిమాండ్ నోటీసు ఇచ్చినారు,

మా డిమాండ్ నోటీసుకు స్పందించిన బీడీ యాజమాన్యం సంఘం, ఈ రోజు అనగా తేది-07-05-2026,గురువారం నాడు,ఉదయం,10,గంటలకు "హైద్రా బాద్ లో సుచిత్ర లో,హోటల్ స్వాగత్ గ్రాండ్, "కార్మిక సంఘాల బీడీ యాజమాన్యం వారు చర్చలు ప్రారభం అయ్యి దాదాపు,8,గంటల పాటు, జరిగింది, చివరి చర్చలు ముగిసినాయి... ఈ చర్చలకు తెలంగాణ బీడీ యాజమాన్యం సంఘం రాష్ట్ర అధ్యక్షులు, శ్రీ, హితేంద్ర ఉపాద్య,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శ్రీ, దర్మేంద్ర గాంధీ, దేశాయి బీడీ కంపెనీ నుండి, రాస్మికాంత్,(టిన్నుబాయి) టేలిఫోన్ బీడీ కంపెనీ నుండి, రామన్ బాయి, చారు బాయి బీడీ కంపెనీ నుండి, ప్రభాకర్, శివాజీ బీడీ కంపెనీ నుండి, తదితరులు పాల్గొన్నారు,



ఈ చర్చలలో ఉన్న బీడీ తెలంగాణ కార్మిక సంఘాల నుండి, తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ నుండి రాష్ట్ర అధ్యక్షులు, సిరిగాద సిద్దిరాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, నాగారపు యెల్లయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యం, అంనేయులు చర్చల్లో పాల్గొన్నారు..

చర్చల్లో ఈ కింది డిమాండ్స్ ను బీడీ యాజమాన్యం కార్మిక సంఘాలతో ఒప్పందం జరి గింది,

1)బీడీ కార్మికులకు వెయ్యి బీడీకు ప్రస్తుతంఉన్న కూలిపై 6,రూ,లు కూలి పెంపుదలకు ఒప్పందం కుది రింది,మొత్తం వెయ్యి బీడీ కు 275-22 ,పైలు, పెరిగింది,

2),బీడీ ప్యాకర్లు కు ప్రస్తుతం ఇస్తున్న ప్యాకింగ్ రెటు పైన 4500,రూ,లు పెంపుదలకు ఒప్పుకున్నారు,

3),బట్టి, చటన్, నెలసరి ఉద్యోగులకు ,ప్రస్తుతం ఉన్న నేల జీతలపైన ,నేలకు,2200 పెంపుదలకు ఒప్పందం చేసుకున్నారు,

ఈ పెరిగిన వేతనాలు, తేదీ-01-05-2026,నుండి అమలులోకి వస్తాయి,తిరిగి, తేదీ-30-04-2028 వరకు ఈ ఒప్పందం ఉంటుంది,

ఈ చర్చల్లో మా తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ రాష్ట్ర అధ్యక్షులు, యస్, సిద్దిరాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, నాగారపు యెల్లయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,యం, అంజనేయు లు, బి ఎం ఎస్బీడీ కార్మిక సంఘం నుండి, కలాల్ ,శ్రీ నివాస్, బీడీ యూనియన్ నుండి, మంచ నర్సిములు,బీడీ యూనియన్ నుండి, వనమల కృష్ణ, సిఐటియు,బీడీ యూనియన్ నుండి, యస్,రమ,గోపాల్ స్వామి,,బీడీ యూనియన్ నుండి, వెంకట్ లక్ష్మి,అనూసుయ, హెచ్ఎంఎస్బీడీ యూనియన్ నుండి, ఇ,మల్లేష్, ఏఐటీయూసీ,ఇతర ఇండిపెండెంట్ కార్మిక సంఘాల నాయకులు, మరియు బీడీ ప్యాకర్లు, బట్టి, చటన్ తదితరులు కార్మికులు పాల్గొన్నారు.

## పెండింగ్ ఫీజు బకాయిలను విడుదల చేసే విధంగా ప్రభుత్వం పైన ఒత్తిడి తేవాలని ఎమ్మెల్సీ కోదండరాం కు వినతి

కామారెడ్డి ,మే 7, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా పెండింగ్ ఫీజు బకాయిలు రాకపోవడంతో అధ్యాపకులు కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వెంటనే పెండింగ్లో ఉన్న ఫీజుబకాయలు విడుదల చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వపై ఒత్తిడి తీసుకురావాలని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు ఎమ్మెల్సీ కోదండరాం కు విజ్ఞప్తి చేయడం జరిగింది.మూడు సంవత్సరాల కు సంబంధించిన బకాయిలు రాకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని ప్రతి నెల 600 కోట్ల రూపాయలను విడుదల చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం 1200 కోట్ల రూపాయలను మాత్రమే విడుదల చేసి మిగిలిన పెండింగ్ బకాయిలను విడుదల చేయటం లేదని వాటిని వెంటనే విడుదల చేసి వివిధ రకాలైన కోర్సులను పూర్తి చేసుకున్న విద్యార్థులకు అధ్యాపకులకు యాజమాన్యాలకు న్యాయం చేయాలని ఈ విషయాన్ని వెంటనే సీఎం దృష్టికి తీసుకువెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవలే ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేసినందున టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సన్మానం నూతన కామారెడ్డి జిల్లా తెలంగాణ జన సమితి అధ్యక్షుడిగా నియామకమైన కుంభాల లక్ష్మణ్ యాదవ్ కు అభినందనలు తెలిపారు.



# గూడూరు పిఏసిఎస్ లో కొలువుదీరిన పాలకవర్గం





-మొక్కజొన్న రైతులు ఎవరు అధైర్య పడవద్దు
-గూడూరు పిఏసిఎస్ చైర్మన్ చల్లా లింగారెడ్డి

గూడూరు మండల ప్రతినిధి:- మే 07. (తెలంగాణ పత్రిక):-

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో ని పిఏసిఎస్ లో హైకోర్టు ఆదేశాలతో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల నేపథ్యంలో, మరల పాత పాలకవర్గం చైర్మన్ చల్లా లింగారెడ్డి తో సహా, డైరెక్టర్ లు అందరూ తమ పదవి బాధ్యతలను చేపట్టారు. గూడూరు మండల కేంద్రం పిఏసిఎస్ లో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశం లో ఆయన ఈ విషయాన్ని తెలియజేశారు. తధానంతరం ఆయన మాట్లాడుతూ.. పిఏసిఎస్ పాలకవర్గం ఫిబ్రవరి 14 తారీకు 2026వ సంవత్సరం వరకు ఉన్న గడువు ముగియకముందే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాలగవర్గాన్ని రద్దు చేయడం తో, పి ఎ సి ఎస్ పాలకవర్గం కోర్టును ఆశ్రయించడంతో, ఈ మధ్యకాలంలో కోర్టు ఇచ్చిన తీర్పు మేరకు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాత పాలకవర్గాన్ని కొనసాగించాలని ఆదేశాలు జారీ చేయడంతో, గురువారం రోజున పదవీ బాధ్యతలను చేపట్టామని ఆయన తెలియజేశారు. అదేవిధంగా నేడు తెలంగాణ రాష్ట్రంలో మొక్కజొన్నల దిగుబడి అధికంగా రావడంతో, దరిదాపుగా 95 వేల బస్తాలను ప్రభుత్వ మిల్లుల గోడౌన్లకు పంపించారని, కాంటాలు అయి కొనుగోలు కేంద్రంలోనే ఇంకా! 23 వేల బస్తాలు నిల్వ ఉన్నాయని, ఇంకా కాంటాలు కావలసినవి దరిదాపు 70 నుంచి 80 వేల బస్తాల వరకు నిలువ ఉన్నాయని, అంతేకాకుండా గూడూరు మండల కేంద్రంలో ని పలు గ్రామాలలో రైతుల వద్ద ఇంకా 60 వేల మొక్క జొన్న బస్తాలు నిల్వ ఉన్నాయని సమాచారం. ఇంకా ఎన్ని మక్కలు ఉన్నా ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఎవరు అధైర్యపడవద్దని, ప్రభుత్వ గోడౌన్లు మొత్తము నిండిపోయి ఖాళీ స్థలం లేకపోవడం ఒక కారణమైతే, గోడౌన్లలో సరిపడా హమాలీ లేకపోవడం మరో కారణం. దీనితో ప్రభుత్వ గోడౌన్ ను ముందు బారులు తీరిన లారీలు , భారీ స్థాయిలో ఉండటంచేత రవాణాకు చాలా ఇబ్బందులు ఎదురవుతూ ఉన్నాయని, దీనితో లారీల కొరత భారీగా ఏర్పడిందని, అందువల్లనే నేడు రవాణా మందకొడిగా సాగుతుందని, ఈ విషయాన్ని రైతులందరూ సహృదయంతో సంయమనం పాటించి ఆలోచించాల్సిన అవసరం ఉందని గురువారం రోజున పిఏసిఎస్ గూడూరు లో చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన చల్లా లింగారెడ్డి పత్రికాముఖంగా రైతులను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ పాలకవర్గం డైరెక్టర్లు, కార్యాలయం సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి మున్సిపల్ కో-ఆప్షన్ స్థానాల్లో కాంగ్రెస్ హవా

కామారెడ్డి ,మే 7, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల ఎన్నిక ల్లోమూడు స్థానాలు కాంగ్రెస్ వారే ఎన్నికయ్యా రు ఎన్నికైన సభ్యులకు గురువారం షబ్బీర్ అలీ ఘనంగా తన నివాసంలో సన్మానించారు. కామారెడ్డి మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన ఆధిపత్యాన్ని మరోసారి చాటుకుంది. మొత్తం నాలుగు కో-ఆప్షన్ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో పొత్తులో భాగంగా ఒక స్థానాన్ని బీఆర్ఎస్‌కు కేటాయించగా, మిగిలిన మూడు స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. ఈ విజయంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. ఎన్నికైన కో-ఆప్షన్ సభ్యులను కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. కో ఆప్షన్ సభ్యులుగా ఎనికైనా వారు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర ప్రభుత్వం సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ గారికి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఎన్నికైన కో ఆప్షన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీకి చెందినవారు1. గోనే సునీత శ్రీనివాస్ 2. ఆస్మా ముబషిర్, 3.అలీ బిన్ అబ్దుల్లా, పొత్తులో భాగంగా బిఆర్ఎస్ పార్టీకి చెందిన కుంభాల రవి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు హాజరై నూతనంగా ఎన్నికైన సభ్యులను అభినందించారు. పూలమాలలు, శాలువాలతో వారిని సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్నికైన కో-ఆప్షన్ సభ్యులు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తమపై నమ్మకం ఉంచి అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ప్రజల విశ్వాసానికి నిదర్శనంగా అభివర్ణించారు. కామారెడ్డి మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే కైవసం చేసుకుందని, ఇప్పుడు కో-ఆప్షన్ స్థానాల్లో కూడా ప్రజలు కాంగ్రెస్‌కు మద్దతుగా తీర్పు ఇచ్చారని అన్నారు. పొత్తు ధర్మాన్ని గౌరవిస్తూ ఒక కో-ఆప్షన్ స్థానాన్ని బీఆర్ఎస్‌కు కేటాయించామని పేర్కొన్నారు. "కాంగ్రెస్ ప్రభుత్వం అంటే అభివృద్ధికి మారుపేరు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం మా ప్రభుత్వ లక్ష్యం. కామారెడ్డిని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపడతాం అని తెలిపారు. మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించిన ఆయన, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి గల్లీ, ప్రతి వార్డు అభివృద్ధి చెందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మీరు ప్రజల ఆశయాలను నెరవేర్చే ప్రజాప్రతినిధులుగా పనిచేయాలి. మీ మీ గల్లీల్లో తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా ముందుకు సాగాలి. ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి. మీ పనితీరుతో కాంగ్రెస్ పార్టీకి, నాకు మంచి పేరు తీసుకురావాలి అని సూచించారు. రాష్ట్రంలోనే కామారెడ్డి మున్సిపాలిటీని రోల్ మోడల్‌గా నిలబెట్టే బాధ్యత అందరిదని పేర్కొన్న షబ్బీర్ అలీ గారు, అభివృద్ధి కార్యక్రమాల్లో ఎలాంటి రాజకీయ భేదాలు లేకుండా పనిచేయాలని కోరారు. ప్రజల సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఐరేణి సందీప్ , గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి , మున్సిపల్ చైర్ పర్సన్ ఉమా శ్రీనివాస్ ,జిల్లా ఉపాధ్యక్షులు పండ్ల రాజు , రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ ఇలియాస్, గంప ప్రసాద్, పాత దివ్య ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు, మహిళా నాయకులు, యువజన విభాగ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాలల న్యాయపోరాట సభకు సన్నాహాలు

-కొత్తగూడెంలో కరపత్రం ఆవిష్కరణ
-ఎస్సీ ఉపవర్గీకరణపై మాల సంఘాల ఐక్య స్వరం

కొత్తగూడెం, మే 7 ( తెలంగాణ పత్రిక)



ఎస్సీ ఉపవర్గీకరణ అంశంపై రాష్ట్రవ్యాప్తంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో, మాల సంఘాలు తమ న్యాయమైన హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చాయి. ఈ నేపథ్యంలో మే 10న కొత్తగూడెంలోని జి.ఎస్. మినీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న "మాలల న్యాయపోరాట సభ"కు సంబంధించిన కరపత్రాన్ని గురువారం సింగరేణి కాలరీస్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం తొందరపాటు నిర్ణయంతో 59 షెడ్యూల్ కులాలను కులాల ఆధారంగా వర్గీకరించడం సమంజసం కాదని అభిప్రాయపడ్డారు. సుప్రీంకోర్టు సూచించిన విధంగా ఆర్థిక, విద్యా, సామాజిక అభివృద్ధి ప్రమాణాల ఆధారంగా ఎంపిరికల్ డేటా సేకరించి ఎస్సీల ఉపవర్గీకరణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణలోని అన్ని మాల సంఘాలు ఒకే వేదికపైకి వచ్చి న్యాయపోరాటాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాబోయే తరాల భవిష్యత్తు, విద్యా మరియు ఉద్యోగ అవకాశాల పరిరక్షణ కోసం సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎడ్యుకేట్స్ అసోసియేషన్ ఫర్ మాల సభ్యులు, రిటైర్డ్ జనరల్ మేనేజర్ శనగ వెంకటేశ్వర్లు, అడిషనల్ జనరల్ మేనేజర్ గౌనె శ్రీకాంత్, ఆచార్య డా. మద్దెల శివకుమార్, మాలమహానాడు సెక్రటరీ జనరల్ ఎస్. మధుసూదన్ (చిన్ని), జె. శ్రీనివాస్, గడ్డం రఘున్ బాబు, ఎన్.డి. సాగర్, దార్ల లక్ష్మి, దాసరి రమేష్, శనగ రాంచందర్ తదితరులు పాల్గొన్నారు. సభ ముగింపులో మాల సంఘాలన్నీ ఐక్యంగా ముందుకు సాగుతూ ఎస్సీ ఉపవర్గీకరణ అంశంలో న్యాయం సాధించే వరకు ఉద్యమాన్ని కొనసాగించాలని నిర్ణయించారు.

# రైతులు వ్యవసాయంలో నూతన టెక్నాలజీని అంది పుచ్చుకోవాలి

-జిల్లా అదనపు కలెక్టర్ నగేష్





మెదక్ జిల్లాప్రతినిధి (తెలంగాణ పత్రిక) 07 మే

వ్యవసాయంలో నూతన టెక్నాలజీని అంది పుచ్చుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ రైతులకు సూచించారు. గురువారం కొల్చారం మండలం పోతమ్శెట్టిపల్లిలో జరిగిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రైతువారము సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ మన దేశం వ్యవసాయ ఆధారిత దేశమని , రైతులు వ్యవసాయంలో నూతన టెక్నాలజీని అంది పుచ్చుకోవాలని పిలునిచ్చారు. నూతన వంగడాలు, పనిముట్లు,యంత్రాలను ఉపయోగించి పంటల ఉత్పత్తి పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, స్థానిక తహసిల్దార్,అధికారులు పాల్గొన్నారు.

# గంజాయి, బెల్టు షాపులను ప్రభుత్వం అరికట్టాలి

-అల్లూరి ఆశయ సాధనలో యువత ముందుండాలి
-ప్రగతిశీల యువజన సంఘం ( పి వై ఎల్ ) కొత్తగూడ, గంగారం మండలాల ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి ప్రభాకర్



కొత్తగూడ మండల ప్రతినిధి:- మే 07. (తెలంగాణ పత్రిక):-

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలంలో గంజాయి, అంబార్, డ్రగ్స్ తో పాటుగా గ్రామాల్లో అక్రమంగా నడుపుతున్న బెల్టు షాపు లను ప్రభుత్వం వెంటనే అరికట్టాలని ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్ ) కొత్తగూడ, గంగారం మండలాల ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రం లో అల్లూరి సీతారామరాజు 102 వ వర్ధంతి సందర్భంగా, ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో డ్రగ్స్, గంజాయి, అంబార్, బెల్ట్ షాప్ లను అరికట్టాలని ర్యాలీ నిర్వహించి నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా తాళ్లపెల్లి ప్రభాకర్ మాట్లాడుతూ... ఆదివాసులపై, అడవి సంపదపై ఫాసిస్ట్ ప్రభుత్వాలు, కార్పొరేట్ల దోపిడీపై యువత రాజీ లేని పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. దేశం లో యువత గంజాయి, మద్యానికి బానిసై సమాజ పట్ల వారి తీరు ప్రశ్నర్థకంగా మారుతుందని అన్నారు. రాష్ట్ర రాజధానిలో సీపీ పట్ల మద్యం మత్తులో ఆకాతాయిల తీరు చుస్తే విస్మయం కలుగుతోందని అన్నారు. యువత డ్రగ్స్, గంజాయి, అంబార్, మద్యం కు బానిస కాకుండా ఉండాలని కోరారు. జల్, జంగిల్, జమీన్ కోసం పోరాడి అమరులైన అల్లూరి తదితర అమరవీరుల ఆశయ సాధనలో యువత నడవాలని పిలుపును ఇచ్చారు. ఈ కార్యక్రమం లో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి భూర్కా బుచ్చిరాములు, పసునూరి రాజమల్లు, గజ్జి సోమయ్య, భూక్య రాంసింగ్, గట్టి సురేందర్, పూర్ణ చాంనెవస, నిర్మల, జామ్లా, రాజేందర్, నరేష్, నగేష్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

